సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 9 జనవరి 2025
పేజీలు 8






పబ్లిక్ అకౌంట్స్ కమిటీ స్టడీ టూర్ పర్యటనలో భాగంగా బుధవారం ముంబైలోని రెజిస్ హోటల్‌లో 'మెడికల్ బయో టెక్నాలజీ ప్రోగ్రాం కింద ప్రాజెక్టుల నిర్వహణ'తో పాటు పలు అంశాలపై చర్చించిన కమిటీ చైర్మన్ కె.సి వేణుగోపాల్, కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు.

# ఫ్యూచర్ సిటీగా బాపట్ల అభివృద్ధి

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ





బాపట్ల, మేజర్‌న్యూస్: 37 శాఖల ప్రతిపాదన అమలుతో నియోజకవర్గ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు పక్కా ప్రణాళికతో తానే స్వయంగా పరిశీలించారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని శ్రీ నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్‌ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే వేగేశన, కమిషనర్ జి.రఘునాథరెడ్డితో కలిసి పరిశీలించారు. మార్కెట్ భవన సముదాయాన్ని దాటి బయట అక్రమంగా నిర్మించిన పందిరిని, ఇతర ఆక్రమణలను తొలగింప జేశారు. రైతు బజార్ బయట, మార్కెట్ పరిసరాల బయట రోడ్లపై వ్యాపార విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. బాపట్ల రైతు బజార్ నిరుపయోగంగా ఉండటానికి లేదని ప్రతి రైతు, రైతుబజార్‌లోనే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హోల్ సేల్ వ్యాపారస్తులకు జి.బి.సి. రోడ్డు విలియంబుత్ కాలేజ్ దగ్గరలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి దానిని చదును చేసి అందుబాటులో ఉంచాలని కమిషనర్‌కు ఆదేశించారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని స్వయంగా నేనే ప్రతి రోజు వస్తానని అన్నారు. అనంతరం జి.బి.సి రోడ్డులోని డ్రైనేజీని పరిశీలించి డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచి ఉండటంపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా రోడ్లు డ్రైనేజీలు వ్యవస్థలను సర్వనాశనం చేశారని, వాటన్నిటిని గాడిలో పెట్టి నియోజకవర్గానికి కేటాయించే నిధులతో పక్కా ప్రణాళిక మొత్తంగా నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి అభివృద్ధిలో బాపట్లను ఫ్యూచర్ సిటీగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పట్టణ ప్రణాళిక అధికారి యస్.మల్లికార్జునరావు, అసిస్టెంట్ ఇంజనీర్ డి.ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శివరామకృష్ణ, షేక్ ఇమామ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# హెచ్‌ఎంపివిపై అలర్ట్

## జిజిహెచ్‌లో 20 పడకలు ఏర్పాటు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్‌ఎంపి వైరస్‌లో నివారణలో భాగంగా జిజిహెచ్ ఒంగోలులో 20 బెడ్స్ ఏర్పాటు చేశామని, ఎక్స్పర్ట్ కమిటీతో పాటు పలు కమిటీలను నియమించామని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున తెలిపారు. మగవారికి 10 బెడ్లు, మహిళలకు 10 బెడ్ల చొప్పున ఇసోలేషన్ వార్డ్ ఏర్పాటు చేశామని తెలిపారు. డాక్టర్ కల్యాణి హెచ్‌వోడి జనరల్ మెడిసిన్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. పల్మనాలజీ, పెడియాట్రిక్స్, మైక్రో బయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, బయో కెమిస్ట్రీ, హెచ్‌ఓడిలతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆసుపత్రికి వచ్చే వారు సాధారణ ప్రజలు వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# మ్యూజిక్, డాన్స్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## కేంద్రాన్ని కోరిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో మ్యూజిక్ డాన్స్, సంగీతం, నృత్యం కళాశాలను స్థాపించాలని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి డిల్లీలో కేంద్ర సంస్కృతిక శాఖ సెక్రెటరీని కలిసి కోరారు. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు సాంస్కృతికతను, ఆద్యాత్మికతను సూచిస్తుందన్నారు. సంస్కృత పదం 'ఒంగోలు' నుంచి ఒంగోలు ఉద్భవించిందని, ఇంత సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ఒంగోలులో సంగీతం, నృత్యం కాలేజీని స్థాపించవలసిన ఆవశ్యకత ఉందని సూచించారు. ఒంగోలు దాని చుట్టూ ఉన్న శింగరాయకొండ, అద్దంకి, వేటపాలెం, చీరాల కనిగిరి బాపట్ల చిలకలూరిపేట, వినుకొండ ప్రాంతాల ఆశావహులు, కళాకారులు, విద్యార్థులు, ప్రజల ఉపయోగార్ధం కాలేజీని స్థాపించవల్సిందిగా లిఖితపూర్వకంగా కోరారు. ఈ కాలేజీ స్థాపనకు అన్ని మౌలిక సదుపాయాలు, ప్రత్యేక శాఖ ఏర్పాటు, సిబ్బంది నియామకం, సెమినార్లు, వర్క్‌షాపులు ఏర్పాటు, సోషల్, మీడియా సమావేశాల ఏర్పాటు తదితర అంశాలు ఉంటాయన్నారు. ఈ కాలేజి స్థాపన వలన శాస్త్రీయ సంగీతం, నృత్యం సంరక్షించడం, అధిక నాణ్యత పెంపుదల, అన్ని కోర్సులు ఏర్పాటు, ప్రచారం చేయడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాముఖ్యతను ఇనుమడింపగలదని కనుక ఈ కాలేజీని తప్పక స్థాపించుటకు తగిన చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు. సంబంధిత అధికారులతో సంప్రదించి ఈ కాలేజీ స్థాపనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రభుత్వ వైద్యులు బాధ్యతగా పని చేయాలి



## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

## జిజిహెచ్ వైద్యాధికారులకు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచే విధంగా వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని (జీజీహెచ్) సందర్శించి అన్ని విభాగాల హెచ్‌ఓడిలతో సమావేశమై, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ, అందిస్తున్న వైద్య సేవలపై క్షుణ్ణంగా సమీక్షించారు. సంబంధిత డాక్టర్లు, అధికారులతో విభాగాల వారీగా ఆసుపత్రుల నిర్వహణకు అవసరమైన బడ్జెట్ వివరాలు

మిగతా 3లో

# పేదలు ఇంటి నిర్మాణం చేసుకోవాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో అర్హులైన నిరుపేదలందరూ పిఎంఎవై 2.0 పథకం కింద ఇల్లు నిర్మించుకోడానికి కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. విజన్ బాపట్ల-2047 అమలు ప్రణాళికపై 14 శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లా యుడిఎ పరిధిలో ఉన్నందున అర్హులైన నిరుపేదలందరికీ పిఎంఎవై 2.0 పథకం వర్తిస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందన్నారు. రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. సచివాలయాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ లాగిన్‌లో వారి వివరాలు పంపాలన్నారు. రాష్ట్రంలో ఒక లక్ష గృహాల గృహ ప్రవేశాల కార్యక్రమం

మిగతా 3లో

## అమ్మవారికి మంగళహారతులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల చీలు రోడ్డులో వేంచేసి ఉన్న రుక్మిణీ సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం 24వ రోజు అమ్మవారు స్వయంగా స్వామివారికి హారతి ఇచ్చినటువంటి పర్వ దినం రోజున భక్తులందరికీ అమ్మవారికి పిండి ప్రమిదలలో దీపాలు వెలిగించి అమ్మవారికి మంగళాశాసనాలు పలకడం జరిగింది. అనంతరం నైవేద్యం నిరాజనం మంత్రపుష్పాలు చేసినటువంటి భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం చేశారు. అదేవిధంగా 10వ తారీఖున ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామివారి ఊరేగింపు అదేవిధంగా 12వ తారీకు పసుపు కొట్టడం స్వామివారిని అమ్మవారిని పెళ్లి కొడుకు పెళ్ళికూతురుగా ముస్తాబు చేయుట అదేవి ధంగా 13వ తారీకు ఉదయం ఐదు గంటలకు ఆరుద్ర మహెూత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకం అన్నాబి షేక కార్యక్రమం అనంతరం 9 గంటలకు అమ్మవారికి సారి తీసుకురావడం 10 గంటలకు స్వామి వారికి కళ్యాణ మహెూత్సవం పైన తెలిపినటువంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించి స్వామివారి పరిపూర్ణమైన అనుగ్ర హానికి పాత్రులు కాగలరని కోరారు బాలయ్య అర్చకులు కేశవాచార్యులు.

## స్కాచ్ ఓటింగ్‌లో బంగారు బాల్యంకు జాతీయ స్థాయిలో మొదటి స్థానం



కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో సారి సత్తా చాటిందని కనిగిరి డివిజన్ డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్కాచ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ప్రకాశం జిల్లా కలెక్టర్ సారధ్యంలో అమలవుతున్న బంగారు బాల్యం ప్రాజెక్ట్ కు టాప్ ర్యాంక్ దక్కించుకుందని తెలిపారు. దేశంలో ఆయా రాష్ట్రాలు అమలు చేస్తున్న పరిపా లనా విధానాలు, తీసుకొస్తున్న కొత్త సంస్కరణలు, ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలతో పాటు పలు అంశాలపై ప్రతి ఏడాది స్కాచ్ సంస్థ అధ్యయనం చేస్తోందని అన్నారు. ఈ నెల 2 నుండి 6 వరకు జరి గిన ఆన్ లైన్ ఓటింగ్ నిర్వహించడం జరిగిందని ఈ ఓటింగ్‌లో కనిగిరి డివి జన్‌లో ఉన్న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, బంగారు బాల్యం కమిటిలు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, ఎన్‌జిఓ ప్రతినిధులు, ప్రజలు ఆన్ లైన్ ఓటింగ్‌లో పాల్గొని ఓటింగ్ వేసి బంగారు బాల్యం ప్రాజెక్ట్‌ను జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఉంచినందుకు అందరికి డి.ఎల్.డి.ఓ శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## జీవోను సవరించి ఉద్యోగులకు న్యాయం చేయండి: ఆవుల



బాపట్ల, మేజర్‌న్యూస్: జి.ఓ.నం.2 ను సవరించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆవుల వెంగళరావు. బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు ఔట్ సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ పారామెడికల్ ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఆవుల వెంగళరావు మాట్లాడుతూ రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులకు జీవో నెంబర్ 2 విరుద్ధమని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంగించినట్లేనని కూటమి ప్రభు త్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ విధానం తీసుకువచ్చింది సీఎం చంద్రబాబు అని గుర్తు చేశారు. 2005-2006 కాలంలో జీవో నెంబర్ 2501 ద్వారా ఉద్యో గులకు మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలైందని పేర్కొన్నా రు. జీవో నెంబర్ 2 వల్ల పారామెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా వివిధ శాఖలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరికీ అన్యాయం జరుగుతుం దని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరుగుతుం దని భావిస్తే జీతాలు పెంచకపోగా జీవో నెంబర్ 2 విడుదల చేసి తీవ్ర సంక్షోభంలో పడేసారని ఆందోళన వ్యక్తం చేశారు.

# నిషేధిత భూముల జాబితా పునర్ పరిశీలన



బాపట్ల, మేజర్‌న్యూస్: నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములను పున పరిశీలన చేయాలని సి సి ఎల్ ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. అమరావతి నుంచి సి సి ఎల్ ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పరిశీలించాలని జయలక్ష్మి తెలిపారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో 78.84 శాతం పరిశీలన జరిగిందన్నారు. మిగిలిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిశీలించాలన్నారు. రెవిన్యూ సదస్సులో నమోదైన అర్జీలన్నింటిని సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని చెప్పారు. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న భూమి సమస్యలన్నీ పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరిష్కారంలో అధికారులు నిర్లిప్తత ప్రదర్శించారదన్నారు. తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీ సర్వేలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. నమోదైన అర్జీలు గడువులోగా పరిష్కరించాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపికైన విద్యార్థులను అభినందించిన డీఈవో





బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ చూపి బాపట్ల జిల్లా నుండి దక్షిణ భారత సైన్స్ ఫేర్ కు రెండు సైన్స్ ప్రదర్శనలు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. సమూహ విభాగంలో మక్కెన వారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు సి హెచ్ సాయిరామ్ ధీరజ్, కె వెంకటేష్ రూపొందించిన ప్రాజెక్ట్ మల్టీ పర్పస్ అగ్రి కల్చర్ మెషిన్ పొందగా, వ్యక్తిగత విభాగంలో డి ప్రత్యూష డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, నరసాయ పాలెం స్మార్ట్ అండ్ సేఫ్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ ఎంపికైనట్లు తెలిపారు. జనవరి మూడో వారంలో పుదుచ్చేరిలో జరగబోయే దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకి ఈ రెండు ప్రదర్శనలు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుల రూపొందించిన పాఠశాల విద్యార్థుల ను గైడ్ టీచర్లను ప్రధానోపాధ్యాయులను డీఈవో పురు షోత్తం, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.నాగిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, ఉప విద్యాశాఖ అధికారులు జి వెంకటేశ్వర్లు, ఏ శ్రీనివాసరావు అభినందించారు.

# గ్రామ పంచాయతీలో రూ 2.30 కోట్ల అవినీతిపై విచారణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీలో జరిగిన రూ 2 కోట్ల 30 లక్షల నిధుల దుర్వినియోగంపై బుధవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి నేతృత్వంలో భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో విచారణ చేపట్టారు.వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సహకారంతో, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా జిల్లాలో మేజర్ పంచాయతీ గా పేరుపొందిన భట్టిప్రోలు గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై పంచాయతీరాజ్ శాఖా మాత్యులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు,రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కు సాక్షాధారాలతో గతంలో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు పంచాయతీరాజ్ ఉప కమిషనర్ నాగార్జునసాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసిన కమిషనర్ ఉత్తర్వుల మేర విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి 25 మంది సభ్యులు విచారణ నిమిత్తం భట్టిప్రోలు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై 2019-2024 సంవత్సరాల మధ్య కాలంలో పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి రికార్డులను ఎండిఓ కార్యాలయంలో భద్రపరిచారు. నేడు జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబాసు నేతృత్వంలో స్థానిక ఎండిఓ కార్యాలయంలో విచారణ సందర్భంగా రికార్డులను పరిశీలించారు.కొద్ది రోజుల్లో విచారణ పూర్తి చేసి కమిషనర్ మరియు ప్రభుత్వ దృష్టికి జరిగిన అవకతవకలపై నివేదికలను ఇవ్వనున్నట్లు తెలియవచ్చింది.

# జయరావుకు ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆదివారం విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారు శ్రీమతి ధనాసి ఉషారాణి అధ్యక్షతన, సంస్థ వ్యవస్థాపకులు యు.వి.రత్నం నిర్వహించిన జానపద సంక్రాతి జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని తెలుగు భాష సాహిత్యం విశిష్టతను తెలియపరచి చక్కని జానపద గీతమాలపించి తమ ప్రతిభ కనుపరచిన మన గిద్దలూరు వాసి ప్రముఖ రచయిత బిచ్చపోగు జయరావుకి ఘన సన్మానం పూలమాల, శాలువా, మెమంటో, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించారు. తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారు ప్రకాశం జిల్లా గౌరవ సలహాదారులుగా ఎన్నుకోవడం సంతోషదాయకం, కవి, రచయిత కువ్వారపు యేసు రత్నంను అధ్యక్షులుగా డా.పరిశపోగు మనోజ్ కుమార్‌ని ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రమును అందించారు. పలువురు స్నేహితులు, శ్రేయోభిలాషులకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్‌లో మరిన్ని సామజిక స్పృహ కలిగించే రచనలు చేసి మన గిద్దలూరు ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకొని రావాలని సంతోషం వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు.

# సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి: ఎంపీడీవో



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిరుపేదల కోసం ఏర్పాటుచేసిన బ్యాంకు లింకేజ్ సబ్సిడీ రుణాలకు గాను బీసీ కార్పొరేషన్ కింద కొమరోలు మండలానికి సుమారు 42 యూనిట్లకు గాను 80 లక్షల మేర సబ్సిడీ రుణాలు అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ లోపు సచివాలయాలకు వెళ్లి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి బుధవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సబ్సిడీ రుణాలు బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు ఏర్పాటు చేయబడినాయని, దరఖాస్తు చేసుకోవాలనే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, పాస్బుక్ జిరాక్స్ తో ఓబిఎంఎస్ఎస్ సైట్‌లో మీ సేవల ద్వారా కానీ, సచివాలయాల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలి యజేశారు. అలాగే ఎకనామిక్ వీకర్ సెక్షన్ లో ఈ బీసీలకు రెండు, రెడ్డి కుల స్తులకు మూడు, కమ్మ కులస్తులకు ఒక టి, ఆర్యవైశ్యులకు ఒకటి కేటాయిం చడం జరిగిందని, సంబంధిత వ్యక్తులు ఆధారిత పత్రాలతో ఓబి ఎంఎస్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. జనరిక్ మెడికల్ షాపుల కొరకు దరఖాస్తు చేసుకునే దరఖా స్తుదారులు తప్పక బి ఫార్మసీ పూర్తి చేసి ఉండి ఆ సర్టిఫికె ట్ను కూడా అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియ జేశారు. మండలంలోని అర్హులైన దరఖాస్తుదారులు సంబం ధిత సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు ఫారాలను అందజేయాల్సి ఉంటుందన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు చీరా, జాకెట్లు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావారిపాలెం రామాలయం గుడి వద్ద వార్డు పారిశుధ్య కార్మికులుగా పనిచేసే మహిళలకు సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని బొట్టు పెట్టి పండు తాంబూలం తో చీరా,జాకెట్ అందించి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు బి. రజని.

## 104 మెడికల్ క్యాంపు తనిఖీ



నగరం, మేజర్‌న్యూస్ : మండలంలోని ధూళిపూడి పిహెచ్‌సి పరిధిలోని ఏలేటి పాలెంలో 104 మెడికల్ క్యాంపును బుధవారం జిల్లా 104 అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా 104 కోర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా మేనేజరు నాగేశ్వరరావులతో కూడిన బృందం 104 క్యాంపులో అందిస్తున్న వైద్య సేవల గురించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి ఎస్‌కె నజీలాపర్వీన్‌ను మరిన్ని వివరాలు అడిగి తెలుసుకుని ఎంఎల్‌హెచ్‌పిలు రోగులకు రక్త పరీక్షలు, ఇసీజీ తదితర సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఎస్. బాబురావు, పిహెచ్ఎన్ కోటేశ్వరమ్మ, ఎఎన్ఎం, 104 సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 250 లీటర్ల బెల్లంఊట ధ్వంసం



నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక నియోజక వర్గ పరిధిలోని నిజాంపట్నం మండలం, అదవల మడ అడవులలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సారాయి తయారీకి ఉపయోగించే 250 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశామని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ చెప్పారు. బుధవారం పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాపట్ల ఎఇఎస్ బి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దిండి పరిసర ప్రాంతాల్లో నాటుసారాయి తయారీ సమాచారం మేరకు రేపల్లె పి అండ్ ఇఐ దివాకర్, నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్‌లు తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. సిఐ శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ దిండి పంచాయితీ పరిధిలోని అదవల, పరిశావారిపాలెం, జంపానివారిపాలెం, కేసనివారిపాలెం, యేమినేనివారిపాలెం తదితర ప్రాంతాల్లో విరివిగా నాటుసారా యి తయారుచేసే స్థావరాలున్నట్లు గుర్తించామని, అలాంటి వారిపై బైండోవర్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది కె. శ్రీనివాసరెడ్డి, కె. మధుసూదనరావు, పి. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఇంటి నిర్మాణం చేసుకోవాలి: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** సందర్భంగా జిల్లాలో గృహాల ప్రస్తుత పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు. గృహాలు పూర్తికాని చోట లక్ష్యాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. ఉద్యాన రంగం ద్వారా జిల్లాలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. ఐవిఆర్ఎస్ ద్వారా ఇసుక కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇసుక టెండర్లు పొందిన వారు ఇసుకను సరైన ధరకు విక్రయిస్తున్నారా లేదా అధికారులు పర్యవేక్షించా లన్నారు. రాత్రి పూట యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నరని, వాటిని నియంత్రిం చాలని సూచించారు. అటవీ శాఖ ద్వారా 4.13 లక్షల మొక్కలను నాటించి జిల్లాను పచ్చగా తీర్చిదిద్దాలన్నారు. బీచ్ల వద్ద 200 హెక్టార్లలో మడ మొక్కలను నాటి సుందరీకరించాలని అన్నారు. నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజీ లోని నీటి నిల్వలపై ఆరా తీశారు. నీటి సరఫరా విషయమై అధికారులను అడిగి తెలుసుకు న్నారు. రబీ సీజన్లో లాభదాయకమైన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. వెదుళ్ళ పల్లిలో ఏర్పాటుచేసిన తేనె తయారీ పరిశ్రమ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఆర్డిఏ, బిసి, ఎస్సీ సంక్షేమ శాఖలు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో లంక గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు.

కారం, పసుపు పొడులు, అరటిపండు చిప్స్ మరియు కూరగాయలతో పచ్చళ్ళు తయారు చేయించి ఆ గ్రామాలలోని వారికి ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలోని అన్నా క్యాంటీన్లు సరైన సమయానికి తీయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పారిశుద్ధ్య సరిగా లేదని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యా దులను పరిష్కరించాలన్నారు. ఆ ఫిర్యాదులపై స్పందించారా, సమస్యను పరిష్కరించారా లేదా అని రేపల్లె, బాపట్ల, చీరాల, అద్దంకి మున్సిపల్ కమిషనర్లను నిలదీశారు. ఈ సమావేశంలో సిపిఓ అధికారి శ్రీనివాస్, 14శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: మనిషిని శారీరకంగా మానసికంగా ఆరోగ్యపరంగా ఆర్థికంగా కుంగదీయడంతో పాటు నేర ప్రవృత్తిని రేకెత్తించి సామాజిక అశాంతికి కారణమవుతున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు యువత మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు శర్మ కళాశాల విద్యార్థులు బుధవారం చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

## ఎస్ఎఫ్ఐ 2024 టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని వివిధ స్కూల్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించగా టౌన్ ఫస్ట్ సూర్య విద్యానికేతన్, టౌన్ సెకండ్ విశ్వ భారతి హైస్కూల్, టౌన్ థర్డ్ వినూత్న హైస్కూల్ నుంచి మేఘన వినూత్న హైస్కూల్‌లో ఫస్ట్ ఎం.మేఘన, సెకండ్ యాసిన్ ఖాన్, థర్డ్ కె.నిహారిక, వినూత్న స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్టు వినూత్న స్కూల్ కరస్పాండెంట్ షేక్ అచ్చుకట్ల ఖాజావలి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రభుత్వ వైద్యులు బాధ్యతగా పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి** సమీక్షించి, లోపాలను సరిచూసుకుని వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచే విధంగా వైద్యులు పనిచేయాలన్నారు. వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. వైద్యాధికారులు, అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆసుపత్రికి కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సుపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో హాస్పటల్ సూపరింటెండెంట్ డా. జమున, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలు, ఎపిఎంఎస్ఐడిసి అధికారులు, వివిధ విభాగాల హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్




వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు బాబు తన సిబ్బందితో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎస్సైకి రాబడిన సమాచారం మేరకు బుధవారం కటారివారిపాలెం శివారులో ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో నిలదీశారు. సదరు వ్యక్తి వద్ద కొంతమద్యం దొరకడంతో మద్యం వ్యవహారం బయటపడింది. అతను కొన్ని మద్యం బాటిళ్లను గోనె సంచిలో పెట్టి తాటి బొందల మధ్య దాచినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇతను దేశాయిపేట గ్రామపంచాయతీ పరిధిలోగల దంతంపేట నివాసి అని, పేరు బొడ్డు నాగశంకర్‌గా పేర్కొన్నాడు. అతని వద్ద సుమారు 42వేల తొమ్మిది వందల రూపాయలు విలువ గల మద్యం బాటిల్లు ఉన్నాయని వాటిలో 25 బీర్ బాటిల్లు కాగా 225 క్వార్టర్ బాటిళ్లు గుర్తించడంతోపాటు వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు మీడియా తెలిపారు.

## గ్రామ టిడిపి యువనేత కిరణ్ గుండెపోటుతో మృతి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని కే.బిట్రగుంట గ్రామం గ్రామ టిడిపి యువనేత ఎర్ర కిరణ్ బుధవారం ఒంగోలు తన నివాసంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఉదయం లేచి కారు తుడుస్తూ సమ యంలో ఒక్కసారిగా హార్ట్ స్ట్రోక్ రావడం కింద పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒంగోలులో ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లగా అప్పటికే ఊపిరి పోయిందని వైద్యులు చెప్పారు. అయితే ప్రస్తుతం కిరణ్ బంధువులు అమెరికాలో ఉండటం వల్ల అప్పటివరకు ఒంగోలు ప్రైవేట్ వైద్యశాలలో మార్చురీలో పెట్టినట్టు బంధువులు తెలిపారు. అమెరికాలో చెల్లెలు బాబాయిలు కోసం మార్చిలో పెట్టినట్టు చెప్పారు. శుక్రవారం కే.బిట్రగుంట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు వాళ్ళ బంధువులు తెలిపారు. ఎర్ర కిరణ్ మృతి చెందటం వార్త తెలియగానే మాజీ జెడ్పిటిసి దామచర్ల పూర్ణచంద్రరావు సంఘటన స్థలాన్ని చేరుకుని ఎర్ర కిరణ్ మృతదేహాన్ని సందర్శించారు.

## కార్పొరేషన్ రుణాలను 16లోగా దరఖాస్తు చేసుకోవాలి: ఎంపీడీవో

మద్దిపాడు, మేజర్‌న్యూస్: బిసి ఈడబ్ల్యూఎస్ కేటగిరి ఉన్న వారంతా బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలను పొందేందుకు ఈనెల 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని మద్దిపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.జ్యోతి బుధవారం తెలిపారు. అర్హులైన వారందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# క్రీడలతోనే ఆరోగ్యం: ఎంపీపీ వాకా అరుణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఆటలు ఆడుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఎంపీపీ వాకా అరుణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందిం చేందుకు ఆమె ముఖ్య అతిథిగా వచ్చారు.

మండల కేంద్రం మద్దిపాడు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సచివాల యాల ఉద్యోగులకు బుధవారం నిర్వహించిన ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు జోష్ నెలకొంది. రొటీన్‌కి భిన్నంగా ఆటపాటల్లో మునిగి తేలారు. ముగ్గుల పోటీలో సంతోష భవాని ప్రథమ బహుమతి సాధించగా ఎం.సుజీ రెండవ బహుమతి, మూడో బహుమతి సాధించారు. కన్సోలేషన్ బహు మతిని సాధించారు. మ్యూజికల్ చైర్స్ విభాగంలో ప్రథమ బహుమతి పి.మానస సాధించగా, కే.శివ దుర్గ ద్వితీయ స్థానం, మూడో స్థానంలో నిలిచారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో ఎన్.హేమలత ప్రథమ బహుమతి సాధించగా, ద్వితీయ స్థానంలో డి.సంతోష్ భవాని, తృతీయ స్థానంలో పి.మానస నిలిచారు.

టగ్ ఆఫ్ వార్ పోటీలో వైద్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తలపడగా సచివాలయ సిబ్బంది గెలిపొందారు. కబడ్డీ పోటీలో ఈ రెండు జట్లు తలపడగా సచివాలయ సిబ్బంది ప్రథమ స్థానం సాధించారు. విజేతలందరికీ ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, కార్యాలయ ఏవో వరప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సుగుణ రావు, టైపిస్ట్ వినయ్, వైద్య ఆరోగ్య శాఖ సిహెచ్ఓ రంజిత కుమారి, సూపర్వైజర్ బాలకోటయ్య, పలువురు పాల్గొన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice**

| S.No | Tender Notice No | Name of the work | Estimate amount (Rs. In lakhs) |
|---|---|---|---|
| 1. | 329/ 2024-25 | Supply and Delivery of SS Leaf with LED Light for Beatification of Dividers in Ongole Municipal Corporation | 6.40 |
| | | **TOTAL** | **6.40** |

Download Start Time: 09.01.2025 4.00 P.M

Download End Time: 16.01.2025 4.00 P.M

Receipt of Bids End Time: 16.01.2025 4.15 P.M

Price Bid Opening Time: 16.01.2025 4.30 P.M

For further details visit **"www.apeprocurement.gov.in"**

Contact Ph. No.: 98499 06599

**Executive Engineer,**
**Ongole Municipal Corporation.**

# రక్తనిధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శిలాఫలకం ఆవిష్కరించి రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ప్రారంభించారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా పేదలకు బాపట్ల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హైజెనిక్ కిట్స్ అందజేశారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ యూనిట్ ప్రెసిడెంట్ ?నారాయణ భట్టు, సి.హెచ్.ముగలేశ్వరావు, బుర్లె రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# హైవెండ్ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కర్లపాలెం హైవెండు హైస్కూల్లో బుధవారం విద్యార్థులు చేసిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠ శాలలోని చిన్నారులు అందరు వందల సంఖ్యలో గాలిపటాలను కర్లపాలెంలో ఎగురవేయ టంతో ఆకాశంలో పలురంగుల గాలిపటాలతో శోభ యామనంగా కనువిందు చేశాయి. చిన్నారులు ఎగు రవేసి గాలిపటాలు కిలోమీటర్లపై దూరంగా పోటీలు పడి ఎగిరాయి. ఈ క్రమంలో భాగంగానే పాఠశాల క్రీడాప్రాంగణంలో చిన్నారులు పలు రంగులతో తీర్చి దిద్దిన ముగ్గులు చిన్నారుల తల్లిదండ్రులకు, చూప రులకు కనువిందు చేశాయి. ఈక్రమంలో భాగంగానే సాంప్రదాయ కోడిపందాలను క్రీడాప్రాంగణంలో నిర్వహించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. పాఠశాల ప్రాంగణంలో గురువారం కూడా సంక్రాంతి సంబరాలు ఉంటాయని ఎండి సాయిమ హేంద్రబాబు తెలిపారు. కార్యక్రమాలన్నిటిని చైర్మన్ ఉదయచంద్రరావు ఆధ్వర్యంలో డైరెక్టర్ చాందిని, వెంకటజ్యోతి, ఆంజనేయప్రసాద్ లు పర్యవేక్షించారు.

# ఊరికి దూరంగా స్థలాలు మాకొద్దు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం నందు మంత్రి ఆదేశాలతో దేవదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి మరి జిల్లా జడ్పీ పరిషత్ సమావేశంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. పెద్ద దోర్నాల జగనన్న కాలనీ లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవటకు ఇష్టపడటం లేదు అని అక్కడ ఇచ్చిన పట్టాలను రద్దు చేసి పెద్దదోర్నాల దగ్గర్లో భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇవ్వాలని జిల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రివర్యులు వెంటనే రిపోర్ట్ పంపమని హౌసింగ్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హౌసింగ్ గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో ఈ.ఈ. ఏ.పవన్ కుమార్, జగనన్న కాలనీ లబ్దిదారులతో జగనన్న కాలనీ లబ్దిదారులు 35 మంది మహిళలు, లబ్దిదారులు జగనన్న కాలనీలో ఊరికి 9 కిలోమీటర్ దూరంగా ఉండటం వల్ల అక్కడ నివసించడానికి ఇష్టపడక మాకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయవలసిందిగా లబ్ధిదారులు లిఖితపూర్వకంగా రాసిచ్చారు. మిగతావారు కూడా పట్టాలు రద్దు చేయాలని కోరారు. ఊరికి దూరంగా స్థలాలు మాకొద్దు. గతప్రభుత్వం ఇచ్చిన స్థలాలు మాకొద్దు. ఊరికి దూరంగా ఎక్కడో ఇచ్చారు. ఆ స్థలాలు మేము ఏమి చేసుకుంటాం. కావాలంటే పట్టాలు తిరిగి ఇస్తాము. ఊరికి దగ్గరలో స్థలాలు. హౌసింగ్.గృహాలు మంజూరు చేయాలహౌసింగ్ ఈ.ఈ ఏ.పవన్ కుమార్‌కు లబ్దిదారు లు. వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసిం గ్ ఏఈ బెల్లం శివశంకర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 10న గిరిజనగూడెంలో మంత్రి గొట్టిపాటి పర్యటన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మొట్ల మల్లికార్జునపురం వద్ద గిరిజన గూడెంలోని సదుపాయాల పరిశీలన నిమిత్తం ఈనెల 10వ తేదీన రానున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మొట్ల మల్లికార్జునపురం పర్యటన ఏర్పాట్లను పెద్దదోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి పరిశీలించారు. ఈ పరిశీలనలో టిఎన్.టియు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, చంటి, దొడ్డ శేషాద్రి, గుంటక సుబ్బరాయుడు, విద్యుత్ ఏఈ నాయక్, విద్యుత్ (డిఇ) నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిధుల ఆవశ్యకత తెలిపిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జల వనరుల సంరక్షణ, పంట కాల్వలు, చెరువుల గట్ల బలోపేతానికి రూ.9.28 కోట్ల నిధులు అత్యవసరంగా కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సాధికారత సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ పి సిసోడియ అమరావతి నుంచి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ నెలలో బాపట్ల జిల్లాలో వరద విపత్తు నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో ఆయన మాట్లాడారు. విపత్తు సమ యంలో ఎదుర్కొన్న అంశాలపై వివరాలు అడిగి తెలు సుకున్నారు. కృష్ణానది వరద విపత్తును సమర్థంగా ఎదు ర్కొన్నామని, బాపట్ల జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేసిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి సిసోడియాకు వివరిం చారు. ఆగస్టు నెలలో రూ.రెండు కోట్ల నిధులు, సెప్టెంబర్ మాసంలో మరో రూ.ఐదు కోట్ల నిధులు బాపట్ల జిల్లాకు విడు దల అయ్యా యన్నారు. కృష్ణా నది వరద విపత్తుతో జిల్లాలో వేలాదిమంది నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించి, యుద్ధ ప్రాతిపదికన సహా యక చర్యలు చేపట్టామ న్నారు. రూ.6.31 కోట్ల నిధులు ఖర్చు అయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ, నివారణ అధికారి మాధవ నాయు డు, జె జెనమ్మ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బృందం నేడు జిల్లాకు రాక: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: దేశ స్థాయిలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి అనే నినాదంతో బాపట్ల జిల్లా చీరాల సిల్క్ శారీస్ ఉత్పాద వస్త్రాలను ఎంపిక చేయడానికి కేంద్ర బృందం నేడు జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి బృం దం పర్యటన వివరాలను చేనేత జౌళి శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీరాల సిల్క్ శారీస్ ను ఉత్పాద జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక చేయడానికి కేంద్ర బృందం ఇద్దరు సభ్యులు నేడు జిల్లాకు వస్తున్నారన్నారు. కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డా.దివ్యా విజయవాడ నుండి బయలుదేరి బాపట్ల జిల్లా కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారని, జిల్లా కలెక్టరేట్ లోని వి.సి. హాల్ లో చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను పరిశీలించి ఉదయం 11:30 కు చీరాల మండలం ఈపూరుపాలెం గ్రామంలో సమత శిక్షణ కేంద్రాన్ని, మధ్యాహ్నం 12 కు దేశాయిపేట గ్రామంలోని డయింగ్ యూనిట్ ను, మధ్యాహ్నం 1.గంటకు జాండ్రపేటలోని చేనేత కార్మికులకు గృహాలకు వెళ్లి పరిశీలిస్తారన్నారు. అనంతరం సాయంత్రం 3.30 గంటలకు గౌతమ్ హ్యాండ్లూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను, సాయంత్రం 4 గంటలకు మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ను సందర్శిస్తారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కె. కన్నాబాబు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధనస్వామి ఆలయంలో ధనుర్మాస వేడుకలు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: భునీల సమేత జనార్ధనస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 24 రోజు అమ్మవారి 24 వ పాశు రం పారాయణం చేశారు. కర్లపాలెం అగ్రహారంలోని జనార్ధనస్వామి దేవాలయంలో ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా ఆండాళ్ తయారీ గోష్ఠి వారిచే విష్ణు సహస్రనామ పారాయణం, తిరుప్పావై, హనుమాన్ చాలీసా పారాయణం ,విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణంను చేశారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలతో చేతబూని పాటలు పాడుతూ దేవాలయం ,ఉసిరి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బృందావనం శ్రీనివాసాచార్యులు 24 వ పాశురం విశిష్టతను తెలియజేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదాంతం శ్రీనివాసాచార్యులు,నాగవర్మరాజు, పెనుమెత్స బాపిరాజు,పార్వతి,ఉప్పె నరసింహారావు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# త్రిమూర్తులు మమేకం.. శ్రేణులకు భరోసా



పామూరు, మేజర్‌న్యూస్: కష్టకాలంలో జెండా మోసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు శ్రమించిన శ్రేణులకు కష్టం వస్తే మేమున్నామంటూ భరోసా ఇచ్చేందుకు త్రిమూర్తులు సిద్ధం అయ్యారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పార్టీ జెండాలు మోసి పార్టీ విజయమే తమ విజయం అని భావించి పోలింగ్ కేంద్రాల వద్ద నాడు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసిన కార్యకర్తలకు భరోసా నాయకుల నుంచి లభించలేదన్న అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్న శ్రేణులకు నాయకులుగా ఉన్న తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు త్రిమూర్తులు ఒకే వేదిక పైకి వచ్చి కార్యకర్తల అభీష్టం మేరకే నడుచుకుంటూ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందే విధంగా త్రిమూర్తులు నాయకులు ముక్తకంఠంతో ప్రకటించడంతో క్షేత్రస్థాయిలోని కార్య కర్తలకు రెట్టింపు ఉత్సాహం లభించడంతో ప్రత్యర్థుల లో కలవరం మొదలైంది. నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంక్షేమ, ప్రజాహిత కార్యక్రమాలలో నిర్లక్ష్యం చేసే అధికారులు, సిబ్బందిపై జిల్లా అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అధికారులు తమ పాత పద్ధతులను విడనాడి కూటమి నాయకులకు, కార్యకర్తలకు సహకరించకుంటే తాము ఏమి చేయజాలమని అంటూ ఇకనైనా వారు తమ పనితీరు మార్చుకోవాలని కోరారు. త్రిమూర్తులు ఒకే వేదిక పైకి రావడంతో మండల పరిధిలోని గ్రామాల్లోని శ్రేణుల్లోని కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

# సమాజసేవలో మార్టూరు రోటరీదే జిల్లాలో అగ్రస్థానం



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ 3150 జిల్లాలో సమాజసేవా కార్యక్రమాల నిర్వహణలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరుదే అగ్రస్థానమని జిల్లా రోటరీ గవర్నర్ కే.శరత్ చౌదరి అన్నారు. రోటరీ గవర్నర్ బుధవారం మార్టూరులో 39వ అధికార పర్యటన చేశారు. ఈ సందర్భంగా వివేకానంద నెక్స్ జెన్ పాఠశాలను సందర్శించి, రోటరీ క్లబ్ ద్వారా చేపట్టిన కంటి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సాయి నగర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎఫర్ట్ కార్యాలయంలో ప్రాతినిధ్యకుల సమావేశం నిర్వహించారు. రోటరీ 3150 జిల్లాలో 112 క్లబ్బులు ఉన్నాయని వీటిలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు తనదైన శైలిలో వినూత్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అగ్రస్థానం సాధించిందని గవర్నర్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాల నిర్వ హణతో పాటు జిల్లాలో డయాసిస్ కేంద్రాలు, క్యాన్సర్ హాస్పటల్‌కు రోటరీ ద్వారా నిధులను అందచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిన్న పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలను సాయం అందజేస్తున్నామని కృత్రిమ చేతులు కాళ్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు అంబులెన్సులు అత్యవసర సమయాల్లో రోగులకు రక్తదానం చేయడం జరుగుతుందన్నారు. హ్యాపీ స్కూల్స్ ద్వారా గ్రామ ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధి మహిళలకు కుట్టుమిషన్లు, ఆర్వో వాటర్ ప్లాంట్లు, పాఠశాలకు బెంచీలు, విద్యార్థినిలకు సైకిల్ అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్టూరు రోటరీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, కార్యదర్శి మాదాల సాంబశివరావు, ట్రెజరర్ గరిమిడి శ్రీనివాస రావు, మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, ఈశ్వర ప్రసాద్, మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి, షేక్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 73వ సారి రక్తదానం

### మక్కెన థామస్‌ను అభినందించిన జీజీహెచ్ వైద్యబృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రక్త ప్రదాతగా అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్న ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్‌ను రిమ్స్ వైద్య బృందం అభినందించారు. బుధవారం జీజీహెచ్‌లో ఓ రోగికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో అక్కడి వెళ్లి మక్కెన థామస్ స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. దీంతో 73 సార్లు ఆయన రక్తం ఇచ్చినట్లు. దీంతో జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది థామస్‌ను అభినందించారు. ఐదు పదుల వయస్సులో యువతను మేల్కొపేలా స్వచ్ఛందంగా 73 సార్లు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. యువతలో ఉన్న అపోహలను కూడా తరిమి కొట్టేలా రక్త ప్రదాతగా మక్కెన థామస్ అనేక మార్లు రక్త దానం చేయడం స్ఫూర్తిదాయకమని వైద్య బృందం ప్రశంచించారు. అనంతరం థామస్‌ను అభినందిస్తూ 73 సార్లు రక్తం ఇచ్చినట్లు ప్రశంసిస్తూ పత్రాన్ని ఆయనకు అందజేశారు.





## టూవీలర్స్ మెకానిక్స్‌కు అండగా ఉంటా

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని టూ వీలర్స్ మెకానిక్స్‌కు తాము అన్నివేళల అండగా ఉంటామని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెకానికల్ సంక్షేమానికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని మీకు ఎప్పుడు ఏఅవసరం వచ్చినా తమ వద్దకు రావచ్చని అన్నారు. బైక్ మెకానిక్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి బైక్ మెకానిక్ సభ్యుడు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చే వెల్ఫేర్ కార్డు తీసుకోవాలని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా దురదృష్టవశాత్తు ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే మీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కందుకూరు పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే సందర్భంలో బైక్ మెకానిక్స్ సభ్యులు ఎవరికైనా ఇళ్ల స్థలం లేకుండా అర్హులైన వారికి తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు, లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత, రాష్ట్ర టూపర్ అసోసియేషన్ అధ్యక్షులు డి ధర్మా, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జిలానీ, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదు: ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో బుధవారం సాయంత్రం బైకులను, ఆటోలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. అనంతరం ఈ-చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానదశను దాటించి ప్రేమదశకు చేర్చే అత్యున్నత వ్రతం తిరుప్పావై వ్రతం

### 24వ తిరుప్పావై ప్రవచనంలో ఉపన్యాసకులు పొన్నూరు



ఒంగోలు, మేజర్‌న్యూస్:భగవత్ సాక్షాత్కారం కోసం చేసే వ్రతాల్లో జ్ఞనదశను దాటించి ప్రేమదశకు చేర్చే అత్యున్నత వ్రతం తిరుప్పావై వ్రతమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గాంధీరోడ్డులోని గీతామందిరంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనం 24వ రోజుకు చేరుకుంది. ఈ పాశురం పోత్తి పాశురంగా, మంగళశాసన పాశురంగా ఆధ్యాత్మిక ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతామందిరం భక్త బృందం కృష్ణ, సురేఖ, దోగిపర్తి సుబ్రమణ్యం, రాజేశ్వరి, ముప్వల సుబ్బారావు, విజయలక్ష్మి, గుర్రం రాజేష్, చీమకుర్తి శివ తదితరులు పాల్గొన్నారు.

**సంతపేట సాయిబాబా మందిరంలో...**

జరుగుతున్న తిరుప్పావై ప్రవచనాల్లో భాగంగా టిటిడి ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు 24వ పాశురం ప్రాశస్త్యాన్ని వివరించారు. భక్తబృందం ఆధ్వర్యంలో స్వామి వారికి హారతులు పట్టి గోవిందనామ స్మరణ చేశారు. ముందుగా తిరుప్పావై పాశురాలను గోష్టి గానం చేశారు. సంతపేట సాయిబాబా మందిరం ఆండాళ్ సేవాసమితి నిర్వాహకురాలు దామచర్ల ప్రసన్నకుమారి, అర్చకులు సుధాకర్, సాయి, రామకృష్ణ పూజా కార్యక్రమలను నిర్వహించారు. మందిరం అధ్యక్షులు అలహరి చెంచలరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## పిడతలపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సు




చీమకుర్తి, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ఇఆర్వో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వర కుమార్ పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి మండలం లోని పిడతల పూడి గ్రామంలో రెవిన్యూ సదస్సు జరిగింది. రెవెన్యూ సదస్సుకు తహసిల్దార్ బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. తొలుత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా తాసిల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను, భూ యజమానులు అధికారుల దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. అధికారులు నిర్దేశించిన సమయంలో అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరిస్తారన్నారు. భూ కొలతలు తేడాలు, సర్వే నంబర్లు తేడాలు, సర్వే నంబర్లు మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, విస్తీర్ణములో తేడాలు, రి సర్వే రికార్డులలో నమోదైన తప్పులు, చుక్కల భూముల వంటి వాటిపై వినతలు తీసుకొని పరిష్కారం చూపుతామన్నారు. పిడతలపూడిలో జరిగిన రెవెన్యూ సదస్సుకు 7 అర్జీలు వచ్చాయని, ఒక అర్జీ పట్టాదారు పాస్ పుస్తకానికి, 6 అర్జీలు సర్వేకు రావడం జరిగిందని తహసిల్దార్ బ్రహ్మయ తెలిపారు. రెవిన్యూ సదస్సులో వీఆర్వో, విలేజ్ సర్వేయర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఒంగోలులో క్రెడాయ్ ప్రాపర్టీ, రియాలిటీ షోలు

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఒంగోలు బిల్డర్స్ అసోసియేషన్ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గుంటూరు రోడ్డులో గల ఏవన్ ఫంక్షన్ హాల్ వేదికగా ఈనెల 10, 11, 12 తేదీల్లో ఒంగోలు బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ, మెటీరియల్ షోను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజేంద్ర తెలియజేశారు. ఒంగోలులోని ఎంసీఏ భవనంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రాజేంద్ర మాట్లాడుతూ ఇల్లు కొనుగోలు చేయాలని వారికి సులభతరం చేసేందుకు ఈ క్రీడాయ్ ప్రాపర్టీ షోను నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ ప్రాపర్టీ షోలో గ్రూప్‌హౌస్, అపార్ట్మెంట్స్, ఇండి విడ్యువల్ హౌసెస్, రకరకాల విల్లాస్ అన్నీ కూడా ఒకే వేదిక మీదకి తీసు కువచ్చి కొనుగోలు దారులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇల్లు కట్టుకునే వారికి అవసరమైన మెటీరి యల్స్‌తో పాటు ఇంటీ రియర్‌వర్క్‌లకు అవసరమైన వాటిని ఈ ప్రదర్శనలో ఉంచుతున్నామని తెలియజేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీ షోను ఒంగోలు పట్టణ ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు. మొట్టమొదటిసారిగా జరిగే క్రెడాయ్ ప్రాపర్టీ మెటీరియల్ షోలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి ఏపి పాలిటెక్ ఫెస్ట్ 2024-25లో ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

### ప్రకాశం ప్రాజెక్టును ప్రశంసించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఈసీఈ డిప్లొమా విద్యార్థులు "నేచురల్ అండ్ మల్టీపర్పస్ సస్టైనబుల్ కోల్డ్ స్టోరేజ్" అనే ప్రాజెక్ట్‌తో రాష్ట్రస్థాయి ఏపీ పాలిటెక్ ఫెస్ట్ 2024-25లో తమ ప్రతిభను ప్రదర్శించారు. డా.ఎం.లక్ష్మణ్‌రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.సంపత్‌కుమార్ మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ విశేష ప్రశంసలను అందుకుంది. కాలేజ్ కరస్పాండెంట్ రామయ్య విద్యార్థులు మార్గదర్శకుల కృషిని ప్రశంసిస్తూ, ఈ ప్రాజెక్ట్‌కు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రశంసలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డా. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల్లో సృజనాత్మకత ఆవిష్కరణను పెంపొందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉండి, విద్యా రంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ వి. హరిబాబు, ఆర్‌అండ్‌డి డీన్ డా. ఎం. లక్ష్మణ్ రావు, మెకానికల్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## నగరం మండల బీజేపీ అధ్యక్షులుగా జుజ్జువరపు సురేష్



నగరం, మేజర్‌న్యూస్ : నగరం మండల బీజేపీ అధ్యక్షులుగా జుజ్జువరపు సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రమైన నగరంలో నిర్వహించిన స్థానిక మండల బీజేపీ అధ్యక్ష ఎన్నికల్లో జిల్లా రిటర్నింగ్ అధికారిణి యడ్లపాటి స్వరూపరాణి ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో సహ రిటర్నింగ్ అధికారి రాంపల్లి జగన్నాధశాస్త్రి, మండల రిటర్నింగ్ అధికారి బేతపూడి వెంకటేశ్వరరావు, మండల మాజీ అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు బయ్యన వెంకట్రావు, కోటపాటి వెంకటకోటేశ్వరరావు, బీజేపీ నాయకులు యల్లాప్రగడ సీతాపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమి ధ్యేయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ పర్యటనలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా గిద్దలూరు పట్టణ రైల్వే స్టేషన్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి అభినందనలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, సూరే రామ చంద్రుడు, రైల్వే స్టేషన్ ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.

## 'సూర్య' కథనానికి స్పందన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లం కొండవారిపాలెం గ్రామంలో గత ఐదు నెలల క్రితం ట్రాన్స్ఫారం దొంగలు దొంగలించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురికావడం జరిగింది. ట్రాన్ఫారం లేక ఎండుతున్న పైర్లు అనే కథనంపై స్పందించిన అధికారులు రైతులకు ఇబ్బందులు జరగకుండా వెంటనే ట్రాన్ఫారం ఏర్పాటు చేశారు. బెల్లంకొండ వారి పాలెం గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు విద్యుత్ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి: ఎంపీడీవో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు ఈ నెల 8వ తేదీ నుంచే దరఖాస్తులు చేసుకోవాలని వెలిగండ్ల ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ తెలిపారు. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏసి, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు వెలిగండ్ల మండలానికి బీసీలకు 20 యూనిట్లు, ఈబీసీలకు 10 యూనిట్లు మంజూరయ్యాయని, వాటి వివరాలు సచివాలయాల నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలంలోని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ కోరారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం: డిఎన్ మోహన్‌రావు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శాఖ అధ్యక్షులు వై.వి నరసింహారావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాపట్ల తాలూకా యూనిట్ వారు పెన్షనర్స్ డే ఎన్జీవో హెూం నందు బుధ వారం ఘనంగా నిర్వహించారు. డి.ఎస్.నఖారా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి. ఎన్. మోహన్ రావు (డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ,అకౌంట్స్ ) పాల్గొని మాట్లాడుతూ పెన్షన ర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, కమ్యూటేషన్ రికవరీ నిలుపుదలకు ఉత్తర్వులు ఇచ్చినట్లు గుర్తు చేశారు. పెన్షనర్ల సాధారణ సమస్యలైన ఫ్యామిలీ పెన్షన్లకు సంబంధించి పుట్టిన తేదీ పేరులో సవరణ మొదలుకు వాటిని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఉత్తర్వులు త్వరలో వస్తాయని, పెన్షనర్ల సమస్యలు తీర్చుటకు ట్రెజరీ శాఖ ఎప్పుడు సిద్ధంగా ఉందని పేర్కొ న్నారు. సీనియర్ పెన్షనర్లైన టి.వెంకటరంగం, ఎల్.మాణి క్యరావ్, విశ్వేశ్వర రావు, శివ బ్రహ్మం, టి. వల్లయ్య, మహదేవ్, కృష్ణ ప్రసాద్, వీరభద్రయ్య, కె. శైలజ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పి. ఎస్. ఎస్. ఎన్.పి.శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శులు: బి. లవ్ కుమార్, ఎన్. నారాయణ, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ జగన్నాథ రావు, ఏటిఓ ఎస్. అనురాధ, సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎన్. అనూరాధ పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో బుధవారం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గత ప్రభుత్వ హయాంలో రైతులు ఆఫీసుల చుట్టూ తిరిగి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని వారి బాధలను తీర్చేందుకే రైతు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సుకు అర్జీలు 23 వచ్చాయి. ఆన్లైన్ కొరకు-6, జాయింట్ విభజన కొరకు-2, వేరే వారు ఆన్లైన్ చేసుకొనుట తొలగించుట గురించి 2, నివేశ స్థలం కొరకు 122ఎ నుంచి తొలగించుటకు 3, హద్దులు చూపుటకు 3, వ్యవసాయ భూమి కొరకు 1, ఇతర గ్రామాల వారి అర్జీలు 5 వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కాకర్ల రమ ణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి చిన్నయ్య, గ్రామ సర్వే అధికారి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ ఈఓ శంకర్, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గ్రామ సర్పంచ్ కత్తి రాజారావు, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, కత్తి తిరిపాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ బుధవారం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మార్కా పురం, కనిగిరి డివిజన్ల సంయుక్త అధ్యక్షులు రెహమాన్, ప్రధాన కార్యదర్శి మండ్ల శ్రీనివాసులు, సహ కార్యదర్శి మందా ప్రసాద్, దొనకొండ మండల విద్యాశాఖధికారి సాంబశివరావుని, దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులుని, కురిచేడు మండల విద్యాశాఖధికారి వస్త్రం నాయక్‌ని, దర్శి మండల విద్యాశాఖధికారి రఘురామయ్యని, పొదిలి మండల విద్యాశాఖధికారి శ్రీనివాసులు రెడ్డిని, కనిగిరి మండల విద్యాశాఖధికారులు సుబ్బారావు, నారాయణ రెడ్డిని, కొనకనమిట్ల మండల విద్యాశాఖధికారులు దాంగే షరీఫ్‌ని, నరసింహ రావుని కలిసి తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేయించడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న టీడీపీ యువనేత మన్నేపల్లి కార్తీక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి సమీపంలో డిజిపేట వెళ్లే జాతీయ రహదారిలో ఇద్దరు యువకులు మోటారు బైకు మీద వెళ్తూ ప్రమాదం జరగడంతో విషయం తెలిసిన పట్టణానికి చెందిన పంచాయతీ వార్డుమెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి మానవత్వం చాటుకుని వెంటనే మెరుగైన వైద్యచికిత్స కోసం ఆర్థిక సహాయం చేసి ఒంగోలు తీసుకువెళ్లి చికిత్స చేయించారు.వివరాలకు మండలంలోని వి.బైలు పంచాయతీ అటవీప్రాంతమైన మైలుచర్ల గ్రామానికి చెందిన దొరదొరస్వామి, నారు తిరుమలయ్య అను యువకులు మంగళవారం రాత్రి సి.ఎస్.పురం వస్తుండగా అకస్మాత్తుగా గేదెలు అడ్డురా వడంతో అదుపుతప్పి మోటారుబైకు కింద తీవ్రగాయాలు తగిలినట్లు తెలిసి టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు ధైర్యం చెప్పి ఒంగోలు తరలించారు. ఆపద సమయంలో మానవత్వం చాటుకుని దగ్గర ఉండి ఒంగోలు వైద్యశాలలో డాక్టర్లతో మాట్లాడి చికిత్స చేయించిన మన్నేపల్లి కార్తీక్ కృషిని పలువురు అభినందించారు.

# వ్యవసాయ విద్యుత్‌కు కోత విధించొద్దు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రైతులకు అందించే వ్యవసాయ విద్యుత్తులో అప్రకటితంగా విద్యుత్ శాఖ అధికారులు గంట కోత విధిస్తున్నారని ఇటువంటి అప్రకటిత విద్యుత్ కోతలను విద్యుత్ శాఖ అధికారులు తక్షణం విరమించుకోవాలని రైతు రైతు విభాగం నాయకులు లంక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచితంగా తొమ్మిది గంటల వ్యవసాయ విద్యుత్ అందిస్తుండే గత కొద్ది రోజుల నుంచి విద్యుత్ శాఖ అధికారులు అప్రకటితంగా గంట నుంచి రెండు గంటల పాటు కోత విధిస్తున్నారని ఇందుమూలంగా రైతులకు మోటార్ షెడ్ల ద్వారా సాగునీరు అందక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.రైతులు రబీలో మొక్కజొన్న,జొన్న పంటలు అధికంగా వేశారని రైతులు పంటలకు నీటితడులు పెట్టుకుందామంటే విద్యుత్ కోతలతో పంట పొలాలు తడవక ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను అడిగితే తాము వ్యవసాయ విద్యుత్ లో కోత విధించడం లేదని సమాధానం ఇస్తున్నారని,స్థానికంగా విద్యుత్ శాఖ అధికారులు రోజుకి 7 గంటలు మాత్రమే వ్యవసాయ విద్యుత్ ను అందిస్తున్నారన్నారు. ఇటువంటి విధానాన్ని మానుకొని ప్రభుత్వం ప్రకటించిన విధంగా 9 గంటల పాటు వ్యవసాయ విద్యుత్ ను నిరంతరంగా అందించాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. లేకుంటే రైతు పక్షంగా విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ జివిఎల్ సుధారాణి అధ్యక్షతన బుధ వారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ భారతీయ సనాతన సాంప్రదా యంలో సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యా పక, అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కడపలో విష్ణుస్వరూప్ దశదినకర్మ



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు సి.రామ చంద్రయ్య కుమారుడు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పెద్దల్లుడు చెన్నంశెట్టి విష్ణుస్వరూప్ దశదినకర్మ వేడుకలు గురువారం కడప నగరంలోని అమిన్ మెమోరియల్ హాల్ నందు జరుగునని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## భైరవకోన దేవస్థానం ఆదాయం రూ.6,54,390లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం హుండీల ద్వారా ఆదాయం 6,54,390 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి తెలిపారు. బుధ వారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 29-10-2024 నుండి 08-01-2025 వరకు అనగా రెండునెలల పదిరోజులకు గాను 6,54,390 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, దేవస్థానం సిబ్బంది, అర్చకబృందం, స్థానికులు ముప్పాళ్ల శ్రీనివాసరాజు, ఆవుల వెంకటసుబ్బయ్య, రణధీర్ వర్మ పాల్గొన్నారు.

## ఎంపిడివోకు శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల్లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుల్లారెడ్డి మిఠాయిలు కానుకగా సమర్పించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు పెద్ద దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి తెలియ చేశారు. చిట్టే శివారెడ్డి, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దోడు, కృష్ణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్ల వద్దకే వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ నమోదు

పొదిలి, మేజర్‌న్యూస్: నడవడానికి వీలుకాక, అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత ఉద్యోగులకు సహాయపడాలననే ఉద్దేశంతో వారి ఇండ్ల వద్దకు వెళ్లి లైవ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమంను పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత డిప్యూటీ తాసిల్దార్ ఈ బి ప్రభాకర్ ఇంటికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ సెల్ ఫోన్‌లోని జీవన్ ప్రమాణ ఫేస్ యాప్ ద్వారా నమోదు చేయించి రసీదు ఇచ్చారు. ఇప్పటివరకు సుమారు 30 మందికి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయడం జరిగింది తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. బాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి, ట్రెజరర్ చిట్టెం శెట్టి సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీ కేజే మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 16న చీమకుర్తి మండలంలో పెన్షన్లపై పరిశీలన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలో రూ.15000 పెన్షన్ తీసుకుంటున్న 20మంది లబ్ధిదారులను ఈనెల 16వతేదీ వైద్యబృందం పరిశీలించటం జరుగు తుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. చీమకుర్తి మండలంలోని బండ్లమూడి-1 పెన్షన్, గోనుగుంటలో-1 పెన్షన్, కె.వి పాలెంలో- 1 పెన్షన్, దేవరపాలెంలో-2 పెన్షన్లు, పులికొండలో-2 పెన్షన్లు, ఆర్ ఎల్ పురంలో-1 పెన్షన్, చంద్రపాడలో-1 పెన్షన్, బూదవాడలో-2 పెన్షన్లు, పి.నాయుడు పాలెంలో-5 పెన్షన్లు, పల్లమల్లిలో-1 పెన్షన్, తొర్రగుడి పాడులో-1 పెన్షన్, చినరావి పాడులో-2 పెన్షన్‌లను పరిశీలించడం జరుగుతుందని ఎంపీడీవో కే.రాఘ వేంద్ర తెలిపారు.

## నేర నియంత్రణకు రద్దీ ప్రదేశాల్లో పోలీసుల గస్తీ



పొదిలి, మేజర్‌న్యూస్: నేర నియంత్రణకు సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వివేమనల ఆదేశాల మేరకు నిత్యం రద్దీ ఉండే ప్రాంతాలలో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. బుధవారం స్థానిక కాలేజీ రోడ్డు తో పాటు పట్నంలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో హెడ్ కానిస్టేబుల్ షాకీర్, కానిస్టేబుల్ భూపాల్‌లు గస్తీ నిర్వహించారు. ఇవి టీజింగ్, త్రిబుల్ రైడింగ్ వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి గస్తీ నిర్వహించారు. దీనిపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు శీలంకు కన్నీటి వీడ్కోలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు శీలం ఆంజనేయులు (80) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. బుధవారం శీలం ఆంజనేయులకు కన్నీటి వీడ్కోలు పలికారు. శీలం ఆంజనేయులు అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. శీలం ఆంజనేయులు భౌతికకాయాన్ని పలువురు చేనేత సంఘ నాయకులు, పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్‌ను పరిశీలించిన స్టేట్, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్



వేటపాలెం, మేజర్‌న్యూస్: పాఠశాల తనిఖీల్లో భాగంగా స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.వెంకటేష్ నాయక్, జిల్లా రిసోర్స్ పర్సన్స్ వై.కుమార్, బి.సంజన్న జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లికి వచ్చి సంబంధించిన 28 రకాల రిజిస్టర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు సమక్షంలో పరిశీలించారు. ముందుగా తరగతుల వారీగా అటెండెన్స్ రిజిస్టర్, స్టాఫ్‌కి సంబంధించిన వివరాల రిజిస్టర్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, లైబ్రరీకి సంబంధించిన మెయింటెనెన్స్ రిజిస్టర్, ఇష్యూడ్ రిజిస్టర్, వీటన్నిటికీ సంబంధించిన అందులో ఉన్న అంశాల వారీగా సామాజిక తనిఖీ నిర్వహించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సంబంధించి భోజనం వివరాలు విద్యార్థినీ, విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. మధ్యాహ్నభోజన నిర్వాహకులతో మాట్లాడి పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడానికి సంబంధించి తగిన సూచనలు చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వసతులపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పాఠశాల పిల్లల కోసం, పాఠశాల అభివృద్ధి కోసం అమలు పరుస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించబడుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీచైర్మన్ చెరుకూరి రాంబాబుకి, సభ్యులకు పాఠశాల అభివృద్ధికి సంబంధించి వారి సహకారం, నిర్వహించవలసిన బాధ్యతల గురించి సూచనలు ఇచ్చారు. స్కూల్ మేనేజ్మెంట్ వైస్ చైర్మన్ బండ్ల భారతి, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, ఉమ్మిటి వేణుగోపాల రావు, రికార్డ్ అసిస్టెంట్ సుజాత, కంప్యూటర్ ఆపరేటర్ హరీష్‌కుమార్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫీషిల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ విభాగ విద్యార్థులకు బూట్ క్యాంప్, హ్యాకథాన్‌ను ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టిఫీషిల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ విభాగముల వారి సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల వర్క్‌షాపును ఈనెల 8 నుండి 10వ తేది వరకు 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీశ్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును హాక్ బోట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎ.ఐ.ఎల్ విభాగాధిపతి డా.సి.హరికిషన్ తెలిపారు. ఈ బూట్‌క్యాంప్, హెకథాన్‌ను మహన్, సూర్యలు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఐ.ఒ.టి విభాగాధిపతి డా.ఎస్.ఇంద్రనీల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విన్నూతన ఆలోచనల ద్వారా టెక్నాలజిలో ఉన్నతమైన స్థానంలో స్థిర పడవచ్చునని తెలిపారు. డా.సి.సుబ్బా రావు, కళాశాల డ్కెరక్టర్ (అక్రిడిటేషన్) మాట్లాడుతూ హెకథాన్ వంటి కార్యక్రమాలలో పాల్గొనటం విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికులుగా ఎదగవచ్చునని తెలిపారు. ఈ బూట్ క్యాంప్‌లో ఆర్డినో ప్రోగ్రామింగ్, డేటా విజోవల్కెజేషన్ మొదలగు టెక్నాలజీస్ అవగాహన కల్పించి ప్రయోగాలను నిర్వహిస్తారని తెలిపారు. ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫీషిల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ విభాగ అధ్యాపకులు, బి.టెక్ రెండవ, మూడవ సం.లో చదువుతున్న విద్యార్థులు హాజరవుతున్నారు.

# కె.ఎస్ రాయల్ ఎస్వీ ప్రసాద్ మెగా క్రికెట్ టోర్నమెంట్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 11వతేదీ నుండి మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల స్థాయిలో కె.యస్.రాయల్ ఎస్వీప్రసాద్ మెగాక్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రథమబహుమతి రూ.50,116లు కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు సహకారంతో అదేవిధంగా రెండవబహుమతి 30,116 రూపాయలు సింగిల్ విండో మాజీచైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, మూడవబహుమతి రూ.20,116లు మాజీవైస్ ఎంపిపి బొబ్బూరి రమేష్, నాలుగవ బహుమతి 10,116 రూపాయలు మన్నేపల్లి పెద్దన్న ఎంపిటిసి సహకారంతో ప్రతిమ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు సహకారంతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మండల టీడీపీ నాయకులు మన్నేపల్లి సురేష్ సహకారం అందజేస్తున్నట్లు, షీల్డులను ఇషిక హొటల్స్ సంగిశెట్టిశ్రీను, ఉత్తమఫీల్డరుకు తోటఅశోక్ నాయుడు, ఉత్తమబౌలరుకు బోయళ్ల ఆదిరెడ్డి,ఉత్తమ బ్యాట్స్ మెన్ కు తిరుమలశెట్టి కిరణ్ కుమార్ బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెగా క్రికెట్ టోర్నమెంట్ పాల్గొను జట్లు ఎంట్రీఫీజు 1000 రూపాయలు చెల్లించి 10వతేది సాయంత్రం లోపు తమపేర్లు నమోదు చేయించుకోవాలని పూర్తి వివరాలకు 8074900029, 7569905542, 9440224770, 9848365287, 9347142615 ఫోనునెంబర్లను సంప్రదించగలరని నిర్వాహకులు తెలిపారు.

# సచివాలయంలో రైతులు ఈకేవైసి చేసుకోవాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నంది పాడు వ్యవసాయ పరపతి సంఘం రైతులు సచివాల యంలో ఇకెవైసి చేసుకోవాలని నందిపాడు సహకార పరపతి సంఘం సీ.ఈ.వో ఎన్.రామచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. నందిపాడు సహకార సంఘం ఖాతాదారులు, రైతులుకు అజ్ఞాత వ్యక్తులు ఓటిపి చెప్పాలని పాస్ బుక్ నెంబర్ చెప్పాలంటే ఎవరికంటే వారికి ఓటిపి చెప్పకూడదన్నారు. సంబంధిత గ్రామాల్లో సచివాలయాల్లో ఇకెవైసి రైతులకు అప్డేట్ చేస్తారని తెలిపారు. సచివాలయ సిబ్బందికి రైతులు సహకరించాలని ఆయన కోరారు. సమీప సచివాలయాల్లో వెళ్లి వివరాల నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు.

# వరి రైతులు 15గా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వరి పంట సాగు చేసిన రైతులు ఈనెల 15వ తేదీలోగా వరి పంటకు ఇన్సూరెన్స్ రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రమేష్ బాబు బుధవారం తెలిపారు. వరి పంట ఏదైనా విపత్తుల్లో నష్టం వాటిలితే రైతులకు ఇన్సూరెన్స్ లభిస్తుందని తెలిపారు. వరి పంట సాగుచేసిన రైతులకు ప్రభుత్వం ఈనెల 15వ తేదీలోగా ఇన్సూరెన్స్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి రమేష్‌బాబు తెలిపారు.

## బీసీ కార్పొరేషన్‌లో 52 రుణాలకు దరఖాస్తు చేసుకోండి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో బీసీ కార్పొరేషన్‌లో బిసి ఈ బీసీకి సంబంధించిన 20 సంవత్సరాల నుంచి 60సంవత్సరాల లోపు అభ్యర్థులు రుణాల కోసం ఈనెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు సచివాలయంలో ఓబిఎంఎస్ఎస్ పోస్టల్ ఓపెన్ అయినది అని బుధవారం స్థానిక ఎంపీడీవో బి.సతీష్ బాబు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సచివాలయం ఓబి ఎంఎంఎస్ పోస్టల్ ద్వారా 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకోండి. గొర్రెల పెంపకం మినీ డైరీ ఆటో మొదలైన యూనిట్లు వరకు వ్యక్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. 52 రకాల యూనిట్లు మండల పరిధిలో ఉన్నాయని ఉపాధి కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని బ్యాంకు లింకు ద్వారా పొందవలెనని ఆయన తెలిపారు.

## వైసీపీ బీసీ సెల్ నాయకుడు మూరబోయిన రాజీనామా



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వైసీపీ నాగంబొట్ల పాలెం బీసీ సెల్ అధ్యక్షుడు మూరబోయిన తిరుపతయ్య పార్టీకి రాజీనామా చేసినట్లు బుధవారం ప్రకటించారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో విడదీయ రాని సంబంధం దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి కుటుంబానికి వీర విధేయుడిగా గ్రామంలో పేరుంది. అయితే పార్టీకి సంబంధించిన విషయాలు గాని, కార్యక్రమాలు గాని తమకు సరియైన సమాచారం, ప్రాధాన్యం లేక పోవటంతో మనస్థాపం చెంది పార్టీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. రాబోవు రోజులలో తన రాజకీయ జీవితం గురించి చెబుతానని తెలిపారు.

## 26 గ్రామాలను తనిఖీ చేసిన విద్యుత్తు శాఖ అధికారులు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 26 గ్రామాల్లో విద్యుత్‌శాఖవిజిలెన్స్ అధికారులు ఆపరేషన్ వారు సంయుక్తంగా తనిఖీలు విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 28 మంది, 44మంది అదనపు లోడు వాడుతున్న వారిని గుర్తించడం జరిగింది. వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. విద్యుత్ సౌర్యానికి పాల్పడిన వ్యక్తులకు 149000అదనపు లోడు వాడు తున్న వారిపై రూ.168000లు జరినామా విధించడం జరిగిందని విద్యుత్‌శాఖ ఒంగోలు ఐమావతి, పి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారులు డివి కృష్ణారెడ్డి, డి.హరిబాబు, మోహన్‌రావు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి : ఏడీఏ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు తమపంట పొలాల్లో రసాయనిక ఎరువులు తగిన మోతాదుగా వాడాలని ఎక్కువగా వాడకం వలన సేంద్రియ కర్బన శాతం తగ్గుతుందని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణ అన్నారు. బుధవారం మండలంలోని చింతపూడు, పెదరాజుపాలెం సచివాలయంల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో శనగ, వరి, కంది పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి పంటల్లో తెగుళ్ల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వరి సాగుచేసిన రైతులు జనవరి 15వతేది వరకు భీమా చెల్లించవచ్చునని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఇ.వి.రమణ, ఏవో బి.సంపత్ కుమార్, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది రవిరాజశేఖర్, అఖిల్‌బాబు, రైతులు ఉన్నారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

## 'మత్తుపై యుద్ధం' ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసు యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా గాయకుడు నూకతోటి శరత్‌బాబు డ్రగ్స్‌పై రూపొందించిన ప్రత్యేక గీతాన్ని బుధవారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడడం దురదృష్టకరమని, ఒక్కసారి డ్రగ్స్ మొదలు పెడితే వాటి నుండి బయటపడడం అంత సులువు కాదని, డ్రగ్స్ వాడకం మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కొందరు మాదక ద్రవ్యాలకు బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని,





ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పరస్పర సహకారంతో మాదకద్రవ్య రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మార్చవచ్చని పేర్కొన్నారు. గాయకుడు నూకతోటి శరత్‌బాబు రూపొందించిన మత్తుపై యుద్ధం గీతాన్ని తమ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తామన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు నంబర్లును నోట్ చేసుకొని, 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, దుగ్గినేని వెంకట్రావు, ఏపీయూడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఏజె సొల్యూషన్ ప్రియా, పేస్ ఎన్ఆర్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ ఈసీఈ హెచ్ వోడీకి ఏఐసీటీఈ పీజీ సర్టిఫికేట్





## బ్లాక్ చెయిన్ అండ్ డేటా సైన్స్ అంశంలో పీజీ సర్టిఫికేషన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ సీహెచ్ హిమబిందు ఐఐటీ పాట్నా నుంచి ఏఐసీటీఈ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ పీజీ పట్టా పొందారు. ఇంజనీరింగ్ కోర్ బ్రాంచ్‌లకి చెందిన ఫ్యాకల్టీ తమ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని పెంపొందించుకునే విధంగా క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్‌ని ప్రవేశపెట్టింది ఏఐసీటీఈ దాంట్లో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ, ట్రిపులైటీ, ఐఐఎస్ సీ బెంగళూరు క్యాంపస్‌లలో ఆరు నెలల ప్రత్యేక సర్టిఫికేషన్ కోర్సులను ప్రారంభించింది. అర్హులైన కొంత మందికి ఏఐసీటీసీనే స్వయంగా ఫండింగ్ ఇచ్చి కోర్సు చేయిస్తుంది. దాంట్లో భాగంగానే డాక్టర్ హిమబిందు ఐఐటీ పాట్నలో బ్లాక్ చెయిన్, డేటా సైన్స్ లో పీజీ సర్టిఫికేషన్ కోర్సు పూర్తి చేశారు. సర్టిఫికేషన్‌కోర్సును పూర్తి చేసిన వారిని ఏఐసీటీఈ వారు అభినందనించనున్నారు. ఈ నెల 31 (జనవరి) న ఢిల్లీలోని ఏఐసీటీసీ హెడ్ క్వార్టర్స్‌లో సన్మానం చేయనున్నారు. ఆ కార్యక్రమానికి డాక్టర్ హిమ బిందుకి కూడా ఆహ్వానం లభించింది. ఈ విషయమై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సర్టిఫికేషన్ కోర్సు పూర్తి చేసినందుకుగాను హిమబిందుని క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అభినందించారు.

# మధ్యవర్తులను నమ్మొద్దు : ఎస్ఐ శ్రీకాంత్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే దృఢ సంకల్పంతో యువత ముందుకెళ్లాలని ఎస్సై బి.శ్రీకాంత్ తెలిపారు. కేవలం ప్రతిభ, సామర్థ్యం ఆధారంగానే ఉద్యోగం వస్తుందని అభ్యర్థులు గుర్తుంచుకోవాలని ఎస్సై స్పష్టం చేశారు. ఈ క్రమంలో దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మిమోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై చూసించారు. సమాజంలో దళారీలను నమ్మి ఉద్యుగాల పేరుతో మోసపోతున్న యువతను దృష్టిలో ఉంచుకొని, బుధవారం ఎస్సై ప్రకటన విడుదల చేశారు. పోలీస్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామని ఎవరైనా మోసపు మాటలు చెప్పినా డయల్-112 లేదా స్థానిక పోలీసులకు తెలి యజేయాలని ఎస్సై సూచిం చారు. ఎటువంటి పొర పాట్లకు తావులేకుండా ఆధునిక ఆర్ఎఫ్ ఐడీ కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో పకడ్బందీగా




దేహదారుణ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై బి. శ్రీకాంత్ తెలిపారు. అయితే ఈ క్రమంలో కొందరు దళారీలు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆశతో ఉన్న అమాయక యువతను టార్గెట్ చేసుకొని, వారిని ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి చివరికి మోసం చేస్తారు. వారి పట్ల అభ్య ర్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్ చూసించారు. ఏది ఏమైనా మండల ప్రజలను, మరియు యువతను ఎవరైనా మధ్యవర్తులు మోసం చేయాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.

# జిల్లాస్థాయి క్రీడల్లో టిఆర్ఆర్ విద్యార్థుల ప్రతిభ

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలలో టీ.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అథెలిటిక్స్‌లో విజయం సాధించారు. నెల్లూరు పట్టణంలో నిర్వహించిన యూత్ గేమ్స్‌లో భాగంగా కళాశాల విద్యార్దినీ, విద్యార్దులు ప్రతిభ సాధించారు. అశ్వని షాట్ పుట్ లో ప్రథమ స్థానమునూ మరియు హరిత తృతీయ స్థానం సాధించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర ఏడుకొండలు విద్యార్దులకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రస్థాయి క్రీడలలో మంచి ప్రతిభ కనబరచాలని ఆశీస్సులు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరక్టర్ కరుణకుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.







# ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ మంజూరుకు చర్యలు

## ఇస్లాంపేటలో 'బాల ఆధార్ నమోదు' శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ కార్డు మంజూరు చేసేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం ఒంగోలులోని ఇస్లాంపేటలో ఏర్పాటు చేసిన బాల ఆధార్ నమోదు శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఆధార్ కార్డు కోసం పిల్లల వివరాలను నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ బర్త్ సర్టిఫికెట్ ఉన్న పిల్లలందరికీ తక్షణమే ఆధార్ కార్డు కోసం వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. బర్త్ సర్టిఫికెట్ లేని వారికి తొలుత బర్త్ సర్టిఫికెట్ అధికారులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలల ఆధార్ నమోదు కోసం ప్రతి మండలంలోనూ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సి.ఈ.ఓ చిరంజీవి, ఐ.సి.డి.ఎస్ పి.డి బి. హేనా సుజన్, సి.డి.పి.ఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బందీగా బుధవారం జిల్లా పోలీసు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి. నిర్వహణ క్రమంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, బయోమెట్రిక్, ఎత్తు, ఛాతీ కొలత వంటి ఫిజికల్ మెజర్‌మెంట్‌లు, 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఆధునిక కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో పకడ్బందీగా ఎస్పీ పర్యవేక్షణలో నిర్వహించారు. బుధవారం 448 మంది అభ్యర్దులు దేహదారుఢ్య పరీక్షలకు హజరయ్యారు. వీరిలో 332 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. మహిళలు, పురుషులు అప్పీల్ చేయదలచిన అభ్యర్థులు 10న జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో తమ అప్పీల్ అందించవచ్చు. ఈ ఈవెంట్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఎస్బి డిఎస్పీ సురేష్‌బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, డీటీసీ సీఐ ఎస్‌కె షమీముల్లా, పిటిసి సిఐ శ్రీనివాసరరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, షైక్ ఖాసీం, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చాగొల్లులో 'పొలం పిలుస్తుంది'




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామంలో పొలం పిలు స్తుంది కార్యక్రమం వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వరి పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు ఆమె అవగాహన కల్పించారు. రైతులు పంట ఇన్సూ రెన్స్ చేసుకొనుటకు ప్రభుత్వం ఈనెల15 తేదీ వరకు పొడిగించారని, పంట ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఒక ఎకరాకి 168 రూపాయలు చెల్లిస్తే 42 వేల రూపాయలకి క్రాప్ ఇన్సూరెన్ పొందవ చ్చని తెలిపారు. రైతు సేవ కేంద్రాలకి వెళ్లి గ్రామ వ్యవసా య,ఉద్యానవన సహాయకుల్ని సంప్రదించాలని ఆమె కోరారు.

## అయినముక్కల, హొసనాబాద్ గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయినముక్కల, హొసనాబాద్ గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన శనగ, మిరప పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఎన్.పి.ఎస్.ఎస్ ఏ.పి.పి గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ వి.హెచ్.ఎ., వి.ఏ.ఏ.లు పాల్గొన్నారు.

## పంట పొలాలకు సక్రమంగా సాగునీరు అందేందుకు చర్యలు



నగరం, మేజర్‌న్యూస్ : పంట కాల్వలకు మరమ్మత్తులు చేపట్టి పంట పొలాలకు సక్రమంగా సాగునీరు అందేందుకు 2025-2026 సం॥రాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ ఎఇ నీలం సువర్చల ఆయా నీటి సంఘాల అధ్యక్షులను కోరారు. బుధవారం మండల కేంద్రమైన నగరంలోని శ్రీ పక్కాలమ్మ దేవస్థానం వద్ద మండల పరిధిలోని ధూళిపూడి (246), నగరం (247), ఏలేటిపాలెం (249), ఈదుపల్లి (250) సాగునీటి వినియోగదారుల ప్రథమ సర్వ సభ్య ప్రథమ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఇరిగేషన్ ఎఇ సువర్చల అధ్యక్షత వహించారు. సమావేశంలో మురుగు కాల్వలు, సాగునీటి కాల్వల అభివృద్ధికి పేరుకుపోయిన పనులు చేసేందుకు సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో డ్రెయినేజ్ ఎఇ నత్తల రాంబాబు, ఆయా సంఘాల అధ్యక్షులు భీమేష్‌కుమార్, అందె వీరరాఘవయ్య, వెలగపూడి రవిప్రసాద్, చింతల వీరయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 10న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట ఈ నెల 10వ తేదీన భారత కమ్యూనిస్ట్ పార్టీ, భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కె.రమణ, సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోసెఫ్, రైతు సంఘం నాయకులు ఢాకాల పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వై.అంకయ్యలు ఓ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం గ్రామాల్లో ఒకటిన్నర, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని, అది కూడా నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించారని, అది కూడా ఇంత వరకు అర్హులకు ఇవ్వలేదని వారు విమర్శించారు.

# రెండవ రోజు కూడా వాయిదానే

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎంపీపీ ,ఎంపీటీసీలు గైర్హాజరు అవ్వడంతో రెండవ రోజుకు వాయిదా పడిన మండల పరిషత్ సమావేశం మళ్ళీ వాయిదా పడింది. ఎప్పుడు మండల పరిషత్ సమావేశం నిర్వహించేది ప్రకటిస్తామని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు తెలిపారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ,ఎంపీటీసీలు గైర్హాజరవ్వటంతో వాయిదా పడింది. సమావేశం నిర్వహించేందుకు ఎంపీడీవో శ్రీనివాస రావు,సూపరింటెం డెంట్ రజనీ, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు సమాయత్తమై సర్వసభ్య సమావేశ మందిరంలో ఆశీనులవ్వగా 20 మంది సర్పంచ్ లకు 5 గురు మాత్రమే హాజరయ్యారు. పలుశాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావలసి ఉండగా అసిస్టెంట్ లు హాజరు అయ్యారు.ఎంపీటీసీలు అందరూ గైర్హాజరవటంతో




ఎంపీడీవో శ్రీనివాసరావు సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. మండల పరిషత్లో ఉన్న నిధులను సమావేశంలో తెలియపర్చకపోవడం, ఆయా సెగ్మెంట్లకు నిధులు కేటాయించకుండా మొక్కుబడి సమావేశాలకు రావాల్సిన అవసరం ఏముందని ఎంపీటీసీలు ప్రశ్నిస్తు న్నారు. కర్లపాలెం మండల పరిషత్లో గతంలో ఎంపీటీసీలు చేసిన 15 పనులకుగా ను రూ.30 లక్షల నిధులు చెల్లించలేదని, ఏవో కుంటిసాకులు చూపుతున్నారని ఎంటీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గైర్హాజరు అవుతున్నట్లు సమాచారం.

## 10న తహసీల్దార్ కార్యాలయానికి తరలిరండి: బికేఎంయు శ్రీధర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం పేద వారి సొంత ఇంటి కళ నెరవేర్చాలని, కోరుతూ ఈనెల 10వ తేదిన సిపిఐ, బి కే యం యు ఆధ్వర్యంలో బాపట్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట జరుగుతున్న ధర్నా లో పాల్గొనాలని సిపిఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యుడు జెల్ది భాగ్య శ్రీధర్ పిలుపు నిచ్చారు. బుధవారం బాపట్ల పట్టణంలో 3,4,5 వార్డులలో ఇల్లు లేని పేదలకు వ్యక్తిగత అర్జీలు పూర్తిచేసి బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సంక్షేమం పక్కన పెట్టి కార్పొరేట్ కంపెనీ లకు రాయితీ లు పేదల నెత్తిన భారాలు మోపి, రకరకాల పద్ధతులతో ప్రజలను ఇబ్బందులు పెట్టిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను రాష్ట్రం లో




అమలు చేశారని వివరించారు. గిరిజన కాలనీ లకు 300యూనిట్ ల వరకు ఫ్రీ కరెంట్ ఎత్తి వేసినది, పిల్లలు చదువు లకు ప్రవైట్ స్కూల్స్ లలో ఫీజులు కట్టలేక. అద్దె ఇండ్లకు బాడుగలు కట్టలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాజకీయ నాయకులు వారి వారి విధానాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ కామ్రేడ్ ముత్తిరెడ్డి నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యుడు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కోతులను పట్టుకొని అటవీ ప్రాంతానికి తరలింపు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుచూ పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయుచున్న కోతులను గత రెండు రోజులనుండి పట్టుకోవడం జరిగినది. ఇప్పటివరకు దాదాపుగా 42కోతులను పట్టించడం జరిగినది. ఇప్పటి



వరకు పట్టిన కోతులను నల్లమల్ల అటవీ ప్రాంతానికి తరలించెను. అందుకుగాను గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి, మున్సిపల్ కమిషనర్‌కు గిద్దలూరు నగర పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కల్లూరు, పడమరనాయుడుపాలెంలో 'పొలం పిలుస్తుంది'

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని కల్లూరు పడమర నాయుడు పాలెం గ్రామంలలో రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి మధు బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతులు పొలాలు పరిశీలించి, తదుపరి గ్రామ సభను నిర్వహించి రైతుల పంటలలో పరిశీలించిన పురుగులు, తెగుళ్ల నివారణకు సంబందించిన సమాచారాన్ని రైతులకు తెలియచేయడం జరిగింది. మండల వ్యవసాయధికారి మధు బాబు మాట్లాడుతూ రబీ సీజన్ పంట నమోదు ప్రాముఖ్యత అలాగే కల్లూరు,ఆవులమంద, పడమర నాయుడు పాలెం పడమర వీరాయాపాలెం రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటికి 981.92 యంటిఎస్ ధ్యానం కొనుగోలు చేయడం జరిగింది. వరి పండించిన రైతులు ధ్యానం కొనుగోలు ద్వారా ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చు,అలాగే




ఈ అవకాశంను వరి పంట పండించిన రైతులు సద్వినియోగం చేసుకోవలెను. ధాన్యం కొనుగోలు కేంద్రంలోకనీస మద్దతు ధర -వరి 'ఏ'గ్రేడ్ -రూ.2320లు క్వింటా మాములు వరి రకం రూ.2300లు క్వింటా అని తెలి యచేయడం జరిగింది. అలాగే తేమ శాతం -17 ఉండ వలెను, మరింత సమాచారం కొరకు మీ రైతు సేవా కేంద్రం ను సంప్రదించవలెను. ఈ కార్యక్రమంలో తాటి అనీల్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: బాల నారాయణ

బాపట్ల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల పట్టణ నూతన అధ్యక్షునిగా బ్రహ్మాండం బాల నారాయణ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పట్టణ మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి యడ్లపాటి స్వరూపారాణి, సహ అధికారి జగన్నాథ శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, పట్టణ ఎన్నికల అధికారి అడపాల శ్రీరామయ్య పార్టీ నాయకులతో చర్చించి బ్రహ్మాండం బాలనారాయణ ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. తాజా మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ చేతుల మీదుగా నియామకపత్రం, మినిట్స్ బుక్ ను నూతన అధ్యక్షునికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పై అధికారులకు



ఎప్పటికప్పుడు సూచనలు చేసి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని చెప్పారు. అలాగే పట్టణ పార్టీ ప్రతినిధి గా సీనియర్ నాయకుడు బాబూ నాగేంద్ర కి నియామక పత్రాన్ని అందజేశారు. తిరుపతయ్య, నాళం నరేష్, గుండ్రెడ్డి శ్రీహరి, తిలక్, కొట్ర రామకృష్ణ, నరాలశెట్టి శ్రీనివాస్, కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు, బాలాజీ, భావనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:అపరాల పైరులో వ్యాపించిన పల్లాకు తెగులు నివారణకు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి కే లక్ష్మీ ప్రసన్న తెలిపారు.వ్యవసాయ శాఖ,మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని ఐలవరం,మరియు కోనేటిపురం గ్రామాల్లో నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగంమండల వ్యవసాయ అధికారి కె.లక్ష్మీ ప్రసన్న మాట్లాతూ, మినుము లోవచ్చే తెగుళ్ళు, పురుగుల ఉధృతి గురించి రైతులకు వివరించారు.పొలాల్లో అక్కడక్క డాపల్లాకు తెగులు ఉండటాన్ని గుర్తించి, దాని నివారణ కోసం పొలం గట్లపై గడ్డిని తీసివేయటం తెగులు సోకిన మొక్కలను పీకి కాల్చివేయటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలఏఐఓ బి.అఖిల,వి.ఎ.ఎ. బి. శివకృష్ణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నల్లమడుగులలో గ్రామ రెవెన్యూ సదస్సు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంభందించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నల్లమడుగుల గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరిధిలో రైతులు భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా రైతులు తమ సమస్యలకు సంభందించి సరైన పత్రాలు అందజేయాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎస్సీపాలెంకు సమీపంలో ప్రభుత్వభూమి ఉన్నట్లు ఎస్సీ కుటుంబాలకు ఇంటినివేశన స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇప్పించాలని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా స్థానిక ఎస్టీకాలనీ కుటుంబాలకు పుట్టినతేది ధ్రువీకరణ పత్రాలు లేక ఆధార్ నమోదు ఇబ్బందిగా ఉన్నట్లు ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి, సర్పంచ్ యస్.రాజమ్మ ఆంథోని, ఎంపిటిసి ముడుమాల రాములమ్మ నారాయణరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూకబ్జా దారునిపై చర్యలు తీసుకోవాలి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయం నందు రెవెన్యూ సదస్సులలో భాగంగా చివర రోజైనా బుధవారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముందుగా మండల తహసిల్దార్ విజయభాస్కర్, రెవెన్యూ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామంలోని ఎస్సీ పాలెంలో సందర్శించి మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం రెవెన్యూ సదస్సులో పాల్గొని అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సదస్సులో భాగంగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలపై తాసిల్దార్‌కు వైసిపి నాయకులు కబ్జా చేసిన భూములను వెంటనే తిరిగి అసలైన రైతులకు ఇప్పించాలని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ఈ కబ్జాదారుల నుండి భూమిని కాపాడి నిజమైన రైతులకు ఇప్పించాలని తాసిల్దార్‌కు రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా బాధితుడు వై.శ్రీనివాసరాజు మాట్లాడుతూ తర్లుపాడు గ్రామ రెవెన్యూ ఇలాకలో సర్వేనెంబర్ 342/1ఎ నందు 0.25 సెంట్లు భూమిని 1996లో కొనుగోలు



చేశామని, కొనుగోలు చేసినప్పటి నుండి మా స్వాధీన అనుభవంలోనే ఉందని, రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు ఉన్న కూడా అధికారులు పక్షపాత వైఖరి ధోరణిని వ్యవహరించి, వైసీపీ నాయకుడు సూరెడ్డి రామసుబ్బారెడ్డి తమ పేరును ఆన్లైన్లో అక్రమంగా ఎక్కించుకున్నాడని, అధికారులు మాకు తగిన న్యాయం చేయవలసినదిగా నాయకులు బాధితులు కోరారు. అలానే గ్రామానికి చెందిన పోలబోయిన వెంకటేశ్వర్లు 150 ఎకరాలకు పైగా అవకతవకలకు పాల్పడుతూ వారి కుటుంబ సభ్యులు బంధువుల పేర్ల మీదకు భూములను బదలాయించాడని అధికారులు ఈ విషయంపై న్యాయ విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. అలానే రైతు సంఘం నాయకుడు పాపిరెడ్డి 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములను కొంతమంది కాజేశారని వారికి అధికారులు కూడా సహకరించినట్లుగా ఆరోపించారు. తక్షణమే అధికారులు విచారణ జరిపి భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని రైతు సంఘం నాయకుడు పాపిరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామంలోని హిందూ స్మశాన వాటికకు జవాజి జనార్ధన్, ఎస్సీ స్మశాన వాటికకు వాటికకు హద్దులు చూపించాలని జాన్ బనియన్ పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రపాణి, ప్రసాద్ ఈఈవో పిఆర్‌డి టి.సుకుమార్, దేవస్థాన ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లె పోగు వరాలు, టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, కాలంగి పెద్దశ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొతకట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, మేకల వెంకట్, వెన్న జయరాం రెడ్డి, కుందూరు చిన్నకాశి రెడ్డి, ఏరువా వెంకట్ రెడ్డి, గోను వెంకటేశ్వర్లు, బూత్ కమిటీ అధ్యక్షులు షేక్ ఖాసిం వలి, చిన్న శ్రీనివాసులు, జాన్ బనియన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు



అద్దంకి, మేజర్‌న్యూస్: గత నెల 6వ తేదీ ప్రారంభమైన రెవిన్యూ సదస్సులు బుధవారంతో ముగిశాయి. గోపాల పురంలో బుధవారం జరిగిన సదస్సుకు తహసీల్దార్ శ్రీ చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా వచ్చిన రెండు సర్వే అర్జీలను అధికారులు స్వీకరించి రశీదు అందించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడు తూ 2008 నాటి నామ్ ఎక్స్ప్రెస్ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించే విషయంలో అటు అధికారులు ఇటు రైతుల మధ్య అవగాహన లోపం స్పష్టమైందన్నారు. అందువల్లనే నేటికీ పరిహారం అందలేదన్నారు. ఈవిషయమై మంత్రి గొట్టిపా టి రవికుమార్ కూడా కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ శంకర్(రామారావు), సర్వేయరు శ్రీలక్ష్మి, గ్రామపెద్దలు యర్రా రాఘవయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు, అన్నాబత్తిన లింగయ్య పాల్గొన్నారు.

## కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: కంది లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంక టకృష్ణ సూచించారు. మైలవరం ఉప్పలపాడు గ్రామాల లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా కంది పంట ను పరిశీలించారు. కంది పంట పూత మరియు పిందె దశ లో ఉన్నందున కాయ తొలుచు పురుగు అక్కడక్కడ గమనించడం జరిగిందని నివారణ కొరకు న్యూవలరాన్ 10శాతం ఈ సి 300 ఎంఎల్ ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటలో సస్యరక్షణ చర్యలు



పొదిలి, మేజర్‌న్యూస్: కంది పంటలో సస్యరక్షణ చర్య లు అవసరమని, పూత రాలకుండా నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి షేక్ జైను లాబ్దిన్ అన్నారు.కుంచేపల్లి ,దాసళ్లపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో రైతులతో ముఖాముఖి నిర్వహిం చడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వలన కంది పంటకు ఎలాంటి నష్టం వాటిల్లుతుందని రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది.వర్షాలు అధికంగా కురిసినట్లయితే కంది పంట పూత రాలి దిగబడి తగ్గుతుందని ఏవో కు రైతులు తెలిపారు. కందిలో పూతరాలకుండా ప్లానోఫిక్స్ 2 ఎం.ఎ ల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు.కాయ ఈగ ఆశించినప్పుడు నష్టం బయటికి కనిపించదు. దీని పిల్ల పురుగులు కాయలోపులే ఉండి గింజల్ని తినేస్తాయి మరియు తల్లి పురుగు లేత పిందె దశలో కాయ పై గుడ్లు పెడుతుంది ఈ పురుగు అన్ని దశలోను కాయలోపలే పూర్తి చేసుకుని తల్లి పురుగు మాత్రమే బయటికి వస్తుంది.దీని నివారణకు పిందె దశలో 5 శాతం వేప గింజల కషాయం పిచికారి చేసినట్లయితే గుడ్లు పెట్టకుండా ఆపవచ్చు అన్నారు. గింజ గట్టి పడే దశలో డైమిథోయేట్ 2ఎంఎల్ లేదా ప్రొఫెనోఫాస్ 2 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారి షేక్ జైనులాబ్దీన్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అర్చకులపై దాడులు దారుణం



చీరాల, మేజర్‌న్యూస్: బుధవారం పొన్నూరు నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చకునిగా విధులు నిర్వహిస్తున్న నూతలపాటి నాగేశ్వర శర్మపై విజయ్ దినకర్ అనే వ్యక్తి దాడి చేయటం చాలా దారుణ ఘటన అని బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం కార్యదర్శి దిట్టకవి వాసుదేవా చార్యులు అన్నారు. ఇళ్ళ వద్ద కలిగిన సమస్యను ఇరువురు ఇళ్ళ వద్దే కూర్చొని పరిష్కరించుకోవాలే తప్ప చిన్నపాటి సమస్యలను మనసులో పెట్టుకొని దేవాలయంలో అర్చక విధులు నిర్వహిస్తున్న సమయంలో దాడి చేయటం అత్యంత హేయమైనటువంటి చర్య అని వాసుదేవా చార్యులు అన్నారు. ఈ ఘటనను బాపట్ల అర్చక సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. సమాజంలో వ్యక్తిగతమైనటువంటి మనస్పర్థలు అన్నిచోట్ల కూడాను ఉంటాయి కానీ వాటిని కూర్చొని పరిష్కరించుకునేటువంటి ప్రయత్నంలో విఫలమైన విజయ దినకర్ సమాజంలో బలహీనవర్గం అయినటువంటి ఒక బ్రాహ్మణుని పైన దేవాలయంలోకి వచ్చి దాడి చేసినటువంటి వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పామూరు, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని మార్కొండాపురం గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రద్దు చేశారన్నారు. రైతుల భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో పరిష్కరించు కోవాలన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. టిడిపి



యువ నాయకులు యారవ శ్రీనివాసులు, తాహసిల్దార్ బివి.రమణారావు, వీఆర్వో గాబ్రియల్, పంచాయతీ కార్యదర్శి ఐ.హరి నారాయణ, రమేష్, శేఖర్, తుపాకుల వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నూతన విద్య విధానంపై మేధావుల చర్చకు ఆహ్వానం

బాపట్ల మేజర్ న్యూస్: ఏ.పీ టీచర్స్ ఫెడరేషన్ బాప ట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతలపాటి పరమేశ్వరరావు తృతీయ వర్ధంతి సందర్భంగా బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద సూర్యకాళీ ఫంక్షన్ ప్లాజాలో జిల్లా విద్యా సదస్సు రేపు జరగనున్నదని. ఈ సదస్సులో ప్రభుత్వ విద్యారంగ స్థితిగతు లు-ఏపిటీఎఫ్ దృక్పథం అనే అంశం పై వక్తలు మాట్లాడ తారని ఏపిటియఫ్ బాపట్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి.సోషలిజం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా విద్యా శాఖాధికారి యస్.పురుషోత్తం, సర్వ శిక్ష ఏపీసీ ఎం నాగిరెడ్డి సంఘ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. మంజుల, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు షేక్ జిలాని ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు హాజరవుతారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ త్రిశంకు స్వర్గంలో ఉం దని, ఉపాధ్యాయ నియామకాలు లేకుండా ఉత్తమ విద్యా వ్యవస్థని ఆశించలేమని, 117జీవోను రద్దుచేసి ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను పరిరక్షించాలని ఈ క్రమంలో మేధావు ల ఆలోచనలను పంచుకునే నిమిత్తం జరిగే ఈ సమావేశా నికి జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా కోరారు. సమావేశంలో బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులు ఏ శేఖర్ బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## హోరా హోరీగా క్రికెట్ పోటీలు

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి కాలేజ్‌లో గొట్టిపాటి, నారపుశెట్టి మెగా క్రికెట్ పోటీలు హోరా హోరీగా జరుగుతున్నాయి. బుధవారం 12 జట్లు పోటీలో పాల్గొన్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు పోటీలు జరిగాయి. ఈ నెల 12 వరకు క్రికెట్ పోటీలు జరగనున్నాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను డి.సి.ఎ టీం కైవసం చేసుకుంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను డి.సి.ఎ టీం లీడర్ ప్రసాద్‌కు టిడిపి నాయకులు ఊరబిండి మధు అందచేశారు.



## హత్య కేసులో ముద్దాయికి 14 రోజులు రిమాండ్




నగరం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చినమట్లపూడిలో ఇటీవల జరిగిన హత్య కేసులో ముద్దాయి భాస్కరుని వెంకటసాంబశివరావు అలియాస్ సాంబయ్య (పొన్నూరు సాంబయ్య)ను చినమట్లపూడిలో అతని ఇంటివద్ద బుధవారం అదుపులోకి తీసుకున్నామని స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ భార్గవ్ తెలిపారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని సీజ్‌చేసి ముద్దాయిని రేపల్లె కోర్టులో హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

## రైతులు మెళకువలు పాటించాలి



పామూరు, మేజర్‌న్యూస్: పంటల దిగుబడిలో సరైన సమయంలో రైతులు మెళుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ ఏడిఏ రమణారావు పేర్కొన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బొట్లగూడూరు, కంబాలదిన్నె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆహార పోషకాహార పథకం కింద జొన్న సాగు చేసిన రైతులకు రాయితీ కింద మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వ్యవసాయ అధికారి కె. రాధ, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జి మేకపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: మండలంలో జి మేకపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల జివ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగినది, వి రాము మాట్లాడుతూ రైతులు ఎక్కువగా పొగాకు సాగు మీద మొగ్గు చూపుతున్నారు కావున పొగాకు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, నువ్వు,మినుము, పెసర,ధనియాలు ఇతర పంటలు వేసుకోవాలని ఒక పంటలో నష్టం వస్తే వేరే పంటలో ఆదాయం తీసుకోవచ్చని తెలిపారు, రబీ సీజన్లో వేసిన అన్ని పంటలకు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరారు, వరి పంటకు ఈ నెల జనవరి 15 లోపు ఒక ఎకరానికి రూ 168 చొప్పున భీమా చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జి.మేకపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు టీ.రోసిరెడ్డి పశు సంవర్ధక సహాయకారి సి హెచ్.ప్రసాదు, గ్రామ పెద్ద లక్కిరెడ్డి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి గయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఉదయం 11 గంటల సమయంలో గుండ్లపల్లి ఆక్వా కంపెనీ వెనుక ప్రక్కన నివాసం ఉండే గుండ్లపల్లి సమీపంలో పైపుల కంపెనీ ఎదురుగా ఒంగోలు వైపుకు రోడ్డు దాటుతుండగా, పల్నాడు జిల్లా నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన జుట్టి పద్మారావు ఒంగోలు వైపు వెళ్తూ రహదారి దాటుతున్న సదరు వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు కుడికాలకు బలమైన గాయం అయింది. నోటి నుంచి రక్తం కారింది. సదరు వ్యక్తిని హైవే అంబులెన్స్ ద్వారా రిమ్స్ వైద్యశాలకు తరలించారు. ద్విచక్ర వాహన చోదకుడ్ని మద్దిపాడు పోలీసులు అప్పగించారు.

# జిల్లావ్యాప్తంగా జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రారంభం

**: డిసీసీ అధ్యక్షులు షేక్ సైదా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పార్లమెంటులో అంబేద్కర్‌ని అవమానించి నందుకుగాను కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, ప్రధానమంత్రి మోడీ క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశ మనుగడకు కారణమైన రాజ్యాంగం రాసినటు వంటి, ఈ దేశం అందరి చేత యుగపురుషుడిగా కీర్తింపబడుతున్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద, ఆయన రాసినటువంటి రాజ్యాంగం మీద బురద చల్లటం బిజెపికి అలవాటుగా మారిందని, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానించినందుకు గాను రేపటినుండి జిల్లా అంతట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో పలు కార్యక్రమాలకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు ఇచ్చిన మేర రేపు ఉదయం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దళిత సర్పంచులను, మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్లను కలిసి అమిత్ షా రాజీనామా కొరకు పంచాయతీ స్థాయిలో, మున్సిపల్ స్థాయిలో, కార్పొరేషన్ స్థాయిలో తీర్మానం చేయవలసిందిగా వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుంది. అలాగే అంబేద్కర్ విగ్రహం పాదాల చెంత అమిత్ షా క్షమాపణ పత్రం ఉంచి నిరసన తెలుపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బిఆర్ గౌస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియోన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుధీర్ వర్మ పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురం, చోడవరంలో పొలం పిలుస్తుంది'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్‌పురం, చోడవరం గ్రామాల్లో బుధ వారం వ్యవసాయ అధికారి రంగకృష్ణ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది శనగ వరి పంటల్లో సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. వరి పంటను ఇన్సూరెన్స్ గడువు తేదీని ఈనెల 15వ తేదీ వరకు పొడిగించాలని ఆయన అన్నారు ప్రతి రైతు బుకింగ్‌లో ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు భాగ్యలక్ష్మి, షారుకు శేష, ఏహెచ్‌ఏ రసూలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Missing Number

1. Find the Missing Letter?
   12, 14, 26, 40, 66, ?
   Ans. : 106




2. Find the missing number :
   23, 42, 25, 41, 28, 39, 32, 36, 37, ?




Ans. : 32
Sol. : Alternate Numbers are following unique pattern as shown below :
First number pattern is :
23+2=25
25+3=28
28+4=32
32+5=37
Second Number pattern is :
42-1=41
41-2=39
39-3=36
36-4=32.
Hence, Ans. is 32.

3. Find the missing number :
   1, 2, 3, 5, 8, 13, ......, 34
   Sol. : sum of the first two numbers is third number....1+2=3
   sum of the 2nd and 3rd numbers is 4th number....2+3=5
   sum of the 3nd and 4th numbers is 5th number....3+5=8
   sum of the 5th and 6th numbers is 7th number....8+13=21
   Ans. : 24

4. Find the missing number :
   2, 1, 1/2, 1/4, ......
   Sol. : Fraction reducing pattern.
   1/2 x 1/4=1/8

5. 0, 3, 8, 15, 24,...........




Ans. : 35
Sol. :
0+3=3
3+5=8
8+7=15
15+9=24
24+11=35

6. Find the missing Number :
   664, 332, 340, 170, .........., 89

| | |
|---|---|
| a. 85 | b. 97 |
| c. 109 | d. 178 |

Ans. : (d) 178




Sol. :
664/2=332
332+8=340
340/2=170
170+8=178
178/2=89

7. Find the Missing number :
   8, 43, 11, 41, ......, 39, 17

| | |
|---|---|
| a. 8 | b. 14 |
| c. 43 | d. 44 |

Ans. : 14
Sol. : Series follows alternate numbers




in a pattern.
8+3=11, 11+3=14, 14+3=17
43-2=41, 41-2=39.

8. Find the missing Number :
   20, 20, 17, 17, 14, 14, 11, ....., ......

| | |
|---|---|
| a. 11,9 | b. 9,11 |
| c. 8,11 | d. 11,8 |

Ans. : (d) 11,8
Sol. : Series follows adding 0 and subtracting 3 alternatively to the numbers as shown below
20+0=20
20-3=17
17+0=17
17-3=14
14-3=11
11+0=11
11-3=8

9. 12,3,4,30,5,6,......., 7,8

| | |
|---|---|
| a. 48 | b. 66 |
| c. 54 | d. 56 |

Ans. : 56
Sol. : In the given series, First number is the multiple of 2nd and 3rd number.
12=3x4
like wise, 4th number is the multiple of 5th and 6th number.
30=5x6
So, The answer is the multiplicaiton of 7x8. That is 56.
Ans. : (d)


Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli


